1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి : జీడబ్ల్యుఎంసీ కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

పైపులైను ఏర్పాటు పనులను త్వరగా పూర్తిచేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీవాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో కొనసాగుతున్న పైప్ లైన్ ఏర్పాటు పనులను శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని 30, 31వ డివిజన్ పరిధిలోని బాలసముద్రం, న్యూ శాయంపేటతోపాటు 53, 54 డివిజన్ ల పరిధి లోని కరీంనగర్ మెయిన్‌రోడ్డు, గోపాల్ పూర్ జంక్షన్ పాతర్ల వీధి, కాజీపేట ప్రాంతంలోని మడికొండ మెయిన్ రోడ్డు, సోమిడి ఏరియాల్లో కొనసాగుతున్న పైపులైను నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ న్యూ శాయంపేట ప్రాంతంలో మూడురోజుల్లోగా పైప్‌లైన్ ఏర్పాటు పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఇంటర్‌కనెక్షన్ పనుల్లో వేగం పెంచాలని, నీటిసరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారం ఏర్పడితే అధికారులు సిబ్బంది తక్షణమే స్పందించి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈలు సంతోష్ బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, ఏఈలు హరికుమార్, విజయలక్ష్మి, మేనక, వెంకటేశ్వర్లు, రామన్న, వర్క్ఇన్స్పెక్టర్లు కోటి పాల్గొన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

- రైతాంగ ఉద్యమంలో న్యూస్ క్లిక్ ముఖ్య పాత్ర
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ.నాగయ్య
- 'అలుపెరుగని పోరాటం' పుస్తక ఆవిష్కరణ



నవతెలంగాణ-కాశిబుగ్గ

భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనమని కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తుందని సీపీఎం జాతీయ నాయకుడు జి.నాగయ్య అన్నారు. శనివారం సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సుగుట్టవద్ద గల పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రబీర్ పూర్కాయస్తా జీవితానికి సంబంధించిన 'అలుపెరగనిపోరాటం' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రబీర్ పూర్కాయస్తా వృత్తిరీత్యా సాంకేతిక నిపుణుడు, రాజకీయవేత్తని అందుచేతనే సైన్సును రాజకీయాలను అనుసంధానం చేయగలిగాడన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో కూడా నిపుణుడైన ప్రబీర్‌పూర్కాయస్తా నేటిమీడియా తీరుతెన్నుల్లో వచ్చిన సమూలమైన మార్పును తెలిగాఅర్థం చేసుకొని 'న్యూస్‌క్లిక్' పేరుతో ఒక ఆన్‌లైన్ వార్తా సంస్థను స్థాపించాడన్నారు. మహారాష్ట్రలో జరిగిన రైతాంగ లాంగ్‌మార్చ్, ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమాల్లో న్యూస్ క్లిక్ అద్వితీయమైన పాత్ర పోషించడం వల్ల మోడీ ప్రభుత్వానికి ఆయన కంటగింపుగా మారాడన్నారు. 2021లో న్యూస్‌క్లిక్ కార్యాలయం, ప్రబీర్ పూర్కాయస్తా నివాసంపైన ఈడి దాడులు చేసి అక్కడి పరికరాలన్నీ స్వాధీనం చేసుకుందని అయినా అభ్యంతరమైన దేన్నీ కనిపెట్టలేక ప్రభుత్వం ప్రబీర్‌ను అరెస్టు చేసి ఊపాచట్టం కింద జైల్లో పెట్టి ఇప్పటికీ నిర్బంధంలోనే ఉంచిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలలో లోపాలను ప్రశ్నించిన జర్నలిస్టులను మేధావులపై కక్షగతి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతుందన్నారు. పౌరులకు భారతరాజ్యాంగం కల్పించి సభావప్రకటన స్వేచ్ఛను, పౌరహక్కులను బీజేపీ కాలరాస్తుందన్నారు. భవిష్యత్తులో రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులు కాపాడాలన్న, ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛగా జీవించాలన్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, సింగారపు బాబు, ఇసంపల్లి బాబు, భూక్య సమ్మయ్య, నలిగంటి రత్నమాల, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలి

- గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం అగ్నిమాపక వారోత్సవాల గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు జరుగుతా యని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవల్సిన జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధి కారులకు సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్‌కు సమాచారం అందించా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమా పక అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంచితే విద్యార్థుల్లో అద్భుత ప్రతిభ

నవతెలంగాణ-నర్సంపేట



విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దితే అద్భుతమైన ప్రతిభను చాటగలుగుతారని ఏసీ పీ వీ.కిరణ్ అన్నారు. పట్టణంలోని శ్రీ అభ్యాస్ హైస్కూల్‌లో నిర్వహించిన వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఏసీపీ మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక రంగంలోనూ తీర్చిదిద్దినట్లయితే పరిపూర్ణ విజ్ఞానాన్ని సాధించగలి గారన్నారు. విద్యార్థుల్లో విజ్ఞాన సంగ్రహణ పరిధి పెరిగి తద్వారా నైపుణ్యవంతులుగా అద్భుతాలను సృష్టించగలుగుతారన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానదాహాన్ని తీర్చే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. ఆ దిశలో పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం పయనించి విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల సందేశాత్మక, ఆధ్యాత్మిక సాంస్కృతిక నృత్యాలు సభికులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి, కరస్పాండెంట్ నరహరి స్వాతి, ప్రిన్సిపాల్ కుమార్, ఏవో కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో అరెస్ట్

నవతెలంగాణ-వరంగల్



ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న మైనర్ దొంగను సిసిఎస్, మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేసి రూ.3 లక్షల విలువ గల నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ ఏసీపీ నాందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ హనుమకొండ నగరానికి చెందిన మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించుకునే లక్ష్యంతో ద్విచక్ర వాహన చోరీలకు సిద్ధపడ్డాడని తాళంవేసి పార్కింగ్‌లో ఉన్న నాలుగుద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. ఇందులో మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చోరీలు, మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడ్డడని తెలిపారు. అందుబాటు లో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితుడిని గుర్తించారు. శనివారం ఉదయం సిసిఎస్, మట్టెవాడ పోలీసులు పోతన జంక్షన్‌వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నిండితుడుని పోలీసులు తనిఖీ చేసి విచారించగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్లుగా అంగీకరించడంతో పోలీసులు నిందితుడి ఇంటి మరోమూడు ద్విచక్ర వాహనా లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మైనర్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిస్, మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, సిసిఎస్ ఎస్ఐ సంపత్, ఐడి అసిస్టెంట్ సల్మాన్‌పాషా, సిసిఎస్ హెడ్ కానిస్టేబుళ్ళు మున్నా, వేణుగోపాల్,రవి,కానిస్టేబుళ్ల రాములు,చంద్రశేఖర్‌లను ఏసీపీ అభినందించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని అప్పల్‌రావుపేటలో తిప్పని వీరభద్రయ్య ఇంటిలో దొంగతనం జరిగిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి సొమ్ము రికవరీ చేసినట్లు నెక్కొండ సిఐ చంద్రమోహన్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఎస్సై మహేందర్‌తో కలిసి సిఐ వెల్లడించారు. మండలంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన దంతాల రవి గత 18 ఏళ్లుగా అప్పల్‌రావుపేటలో జీవనంసాగిస్తూ బాధిత కుటుంబానికి దగ్గరగా ఉంటున్నాడు. ఈ క్రమంలో బాధితులు ఉపాధిహామీ పనికి వెళ్లినప్పుడు తాళం తీసి ఇంట్లో బంగారం, నగ దు దొంగతనం చేశాడు. ఈ క్రమంలో పోలీస్ బందం టీములుగా ఏర్పడి విచారణ చేయగా నిందితుడి గుట్ట రట్టు చేశారు. ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం ,టవర్ డంప్, లోకల్ ఇంటలిజెన్స్ సహాయంతో కేసుని 48 గంటలలో చేధించినట్లు సీఐ చెప్పారు. కేసుచేధనలో సహకరించిన కానిస్టేబుల్లు శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, రాకేష్, సల్మాన్‌భాషా, రమేష్‌లను ఏసిపి అభినందించినట్లు చెప్పారు. చోరిచేసిన నగదు, సొమ్ము రికవరీ చేసినట్లు చెప్పారు.

బీజేపీని దళితులు ఆదరించరు : కాంగ్రెస్

నవతెలంగాణ-పర్వతగిరి

బీజేపీకి ఏనాడు దళితుల ఓట్లు పడవని వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ భ్రమలో నిద్రపోతున్నాడని పర్వతగిరి మండల దళిత కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు టికెట్ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గెలవలేక పార్టీని బదనాం చేయడానికి లేనిపోని కుల రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, కాంగ్రెస్ నాయకులు కందికట్ల అనిల్, దబ్బెట నరసయ్య, నరుకుడు రవీందర్, మాసాని యాకూబ్, తాళ్ల రమేష్, జిల్లా కనకయ్య, దండేపల్లి సైదులు, బోట్ల కనకరాజు, దామెర సదయ్య, బోట్ల కుమారస్వామి, కందికట్ల సైలాబ్, బాబు,మాంకాల శ్రీను తదితరలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అడహక్ కమిటి కన్వీనర్‌గా జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోనిబూర్గుమల్ల గ్రామానికి చెందిన ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి బీఆర్ఎస్ మం డల అడహక్ కమిటీ కన్వీనర్‌గా శనివారం ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ పటిష్టత కోసం అహర్నిశలు కషి చేసిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు. అనంత రం జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికలు-2024 పురస్కరించుకుని జిల్లా నోడల్‌అధికారులు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా, సమన్వయంతో నిర్వహించాలని జిల్లా ఉపఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిఆర్ఓ శ్రీనివాస్‌తో కలసి ఎన్నికలవ్యయ, ఫిర్యాదుల పరిష్కరణ, మాన్ పవర్ మేనేజ్‌మెంట్, ఎంసీసీ, ఎంసీఎంసి, లా అండ్ ఆర్డర్, బ్యాలెట్ పేపర్ నిర్వహణ తదితర నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్ల మెంట్ ఎన్నికల ఏర్పా ట్ల కు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్ని కల విధులు ఎంతోకీలకమైనవని, ఎక్కడా ఏచిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థ వంతంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠినచర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాల్లో అన్ని బందాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరి గేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళిమేరకు నిర్వహించాలన్నారు. ఓటర్ల శాతం పెంచుటకు స్వీప్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు నివేదికలు నిర్ణీత ఫార్మాట్‌లో సమర్పించాలని తెలి పారు. ఎన్నికలకు సంబంధించి ఇబ్బందులుంటే వెంటనే రిటర్నింగ్ అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు , డీసీవో సంజీవ రెడ్డి, డిటిసిడిఓ పుష్పా లత, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు రమేష్, విశ్వనారాయణ, ఈడీఎం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూలే, అంబేడ్కర్ బాటలో పయనించాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి



నవతెలంగాణ-కాశిబుగ్గ

మహనీయులు బీటీ రణదీవే, మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు చేసిన పోరాటాలు ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని మనమంతా వారి బాటలో పయనించాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని శనివారం వరంగల్ పాత బీట్ బజార్ లో సిఐటియు ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమ నిధిని కార్మిక వ్యాపార వర్గాల నుండి వసూలు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులను స్మరించుకునే మాసం అన్నారు. సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా జాతి వియుక్తి కోసం, మహిళల చదువు కోసం ఎంతో కషి చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్షత అంటరానితనం అసమానతలపై పోరాడారని అన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని రచించి భారతదేశ దశ దిశను మార్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా ఉండి మనువాదాన్ని ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ నేటి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కార్మికుల వద్ద ప్రజల వద్ద సామాజిక సంఘీభావ నిధిని వసూలు చేశామని ఈ నిధి ద్వారా కార్మికులు మరియు సమాజంలో అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న గిరిజన సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవాజ్ మహిళా సంఘాలకు సిఐటియు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఆర్థికంగా చేతనిస్తూ వారి పోరాటాలకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతుందన్నారు. నాయకులు గున్నాల ప్రభాకర్, ఉపేందర్, అప్పాజీ, వాణి, మద్దూరు రవీందర్, ఎస్ కే యాకూబ్ పాషా, అడ్డగట్ల మురళి, వేముల పెంటయ్య, లక్ష్మీ, ఎల్లయ్య, రాజ్ కుమార్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గుడుంబాను అరికట్టాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయిస్తున్న గుడుంబాను అధికారులు అరికట్టాలని బీసీయువజన సంఘం జిల్లా అధ్యక్షుడు తండ రాజుగౌడ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఒకవైపు ఎన్నికల్లో భాగంగా శాంతి భద్రత పరి రక్షించడం కోసం పోలీసులు సమస్యాత్మకంగా గ్రామాల్లో గుడుంబాను అరికట్టాలని కవాతులు నిర్వహిస్తుంటే మరోపక్క మాకు ఇవేం సంబంధం లేదని గుడుంబా ప్రియుల అవసరాలు తీర్చేందుకు తమ పని తాము చేస్తున్నామన్నట్లు గ్రామాల్లో విచ్చలవిడిగా నాటుసారా అమ్ముతున్నారని వీటిని ఎక్సైజ్ అధికారులు వెంటనే అరికట్టాలని అన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించడమే మహనీయులకు ఘన నివాళి

- వ్యకాస రాష్ట్ర నాయకుడు సిహెచ్.రంగయ్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత రాజ్యాంగాన్ని రక్షించడమే మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్ లాంటి మహనీయులకు మనమిచ్చే సరైన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సిహెచ్.రంగయ్య అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉసిల్లకుమార్ అధ్యక్షతన శనివారం వరంగల్ రైల్వేస్టేషన్ రోడ్డులోని బాపూజీ కమ్యూనిటీ హాల్ లో చేతివృ త్తుదారులు సామాజిక ప్రజాసంఘాలతో మహనీయుల జయంతి జన జాతర జిల్లా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించగా రంగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అనేక కుట్రలు జరుగుతున్నాయని 3వేల ఏళ్ల కిందటి మను ధర్మ శాస్త్రాన్ని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టినందుకు నేటి పాలకులు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్‌ల స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం, రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకొనుటకు సామాజిక ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఉద్యమించారన్నారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి, చిరు వ్యాపారస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జల లింగమూర్తి, ఎస్ కే ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం సుధాకర్, కేవీపీఎస్, ఐద్వా నాయకులు ఆవుల ఉదయ్, పోడేటి దయాకర్, ఇమ్మడి శ్రీనివాస్, కొంగర వరుణ్, రాజేష్, సింగారపు సుమన్, ఎలీషమ్మ, రంగరాజు విజయ, బాషిపాక సంగీత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి : ఎర్రబెల్లి

నవతెలంగాణ-పర్వతగిరి



బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎర్రబెల్లి స్వగృహంలో శనివారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ మొదటి సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యకర్త తానే ఎంపీ అభ్యర్థిగా భావించుకుని రాబోయే ఎంపీ ఎలక్షన్స్ లో తనను గెలిపించాలని కోరారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని కార్యకర్తలు అందరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతిని పర్వతగిరి మండల ఇన్చార్జిగా ప్రకటించారు. ఈ సమావేశంలో ఎంపీపీలు లూనావత్ కమల పంతులు, అన్నమనేని అప్పారావు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్, ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు, నాయకులు జితేందర్ రెడ్డి, యుగంధర్ రావు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, కరిమిళ్ల దుర్గా రా వు, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్య కర్త లు పాల్గొన్నారు.

బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్‌లో శనివారం జరిగిన బొడ్రాయి, అభయాంజనేయ స్వామి విగ్ర హ ప్రతిష్ట కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు పాల్గొని పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న బొడ్రాయి వేడుకలు శనివారంతో ముగిశాయి. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ శనివారం ఎస్ఆర్‌నగర్‌లో జరిగిన బొడ్రాయి, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో హోమం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు పెద్దమ్మ తల్లి ఆలయంలో వేద పండితులు ముణ గలేటి వంశీశర్మ, వేములవాడ అనువంశిక అర్చకులు సిద్దేశ్వరస్వామీ ఆధ్వర్యంలో హోమం, కుంకుమ పూజా, ధాన్యాధివాసం, శయ్యాది వాసం కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ చైర్మన్ ఇట్టబోయిన సంపత్, ఎంపిటిసి ఇట్టబోయిన సంధ్యా-భూపతిరాజ్, ముదిరాజ్ కుల సంఘ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్ యూటీఎఫ్ అగ్రగామి

- ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని టీఎస్ యూ టీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఏప్రిల్ 13న ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని యూటీఎఫ్ సంఘం జిల్లా కార్యాలయంలో పతాకాన్ని సీనియర్ నాయకులు అంజాద్ అలీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. అనేక ఐక్య ఉద్యమాలకు యుటిఎఫ్ నాంది పలికిందని, అనేక సమస్యల పరిష్కారంలో అనేక ప్రభుత్వ జీవోల సాధనలో యుటిఎఫ్ . పోరాటాలు ,కషి ఉన్నాయని అన్నారు .అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పహ లక్ష్యాలుగా సంఘం ఏర్పడిందని, ఉపాధ్యాయులకు మెరుగైన స్కేల్స్ పిఆర్సి లో రావడానికి టీఎస్ యుటిఎఫ్ అనేక ఐక్య ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. రాబోయే కాలంలో కూడా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌ల ఉన్న డిఏలను విడుదల చేయాలని, బదిలీపొంది రిలీవ్‌కానీ టీచర్లను వెంటనే ఏప్రిల్ 23న రిలీవ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధానకార్యదర్శులు పెండెం రాజు, సి.సుజన్ ప్రసాద్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు, మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారి సుజన్ ప్రసాదరావు, వరంగల్ జిల్లా కోశాధికారి రవూఫ్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, సిహెచ్ లింగారావు,పాక శ్రీనివాస్, తిరునాహరిశ్రీనివాస్, అజ్మీరా రాజారాం, బి.వెంకటేశ్వరరావు కే.సదానందం, తావునారా శ్రీనివాస్, జి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరిసైన్స్ కోర్స్‌తో ఉపాధి అవకాశాలు

- కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్



నవతెలంగాణ-నయీంనగర్

విద్యా, ఉద్యోగ రంగాల్లో లైబ్రరీ సైన్సు కోర్స్ తో ఉపాధి అవకాశాలు ఎక్కువ లభిస్తాయని కాకతీయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ దూర విద్య సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన 2023-24 విద్యా సంవత్సరం బీఎల్ఐసీ నూతనబ్యాచ్ కాంటాక్ట్, కౌన్సిలింగ్ తరగతుల ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 1989 నుంచి నిరాటంకంగా కొనసాగుతున్న కోర్స్ బీఎల్ఐసీ అని, ఇతర కోర్సులకు భిన్నంగా ఈ కోర్స్ నిర్వహణ ఉంటుంది అని, రెగ్యులర్ కోర్సులకు దూరవిద్య కోర్సులకు ఎటువంటి తేడా లేకుండా కాంటాక్ట్ తరగతుల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పెరటి మల్లారెడ్డి, విభాగ అధిపతి డాక్టర్ రాధికారాణి, సంచాలకులు ఆచార్య వి రామచంద్రం, ఆచార్య ఎస్.వాసుదేవ రెడ్డి, ఆచార్య ఎం.అంజయ్య వి.కష్ణమాచార్య, డాక్టర్ రవి, డాక్టర్ జగదీశ్, తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవికి శ్రీహరి రాజీనామా చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ



నవతెలంగాణ-హనుమకొండ

విలువలు కలిగిన రాజకీయాలు చేస్తానన్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ అన్నారు. శనివారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సీ స్థానాల్లో మాదిగలకు ఒక్క సీటు కేటాయించని కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీరని ద్రోహం చేసిందని ఆ పార్టీకి మాదిగలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. శ్రీహరి రాజకీయం విలువలు లేని రాజకీయాలు నడుపుతున్నారని స్వార్థపూరితమైన రాజకీయాలు చేస్తున్నారని మళ్ళీ తనే విలువలు గల వ్యక్తిని చెప్పి బాకాలు ఊదుకుంటున్నాడు కడియం శ్రీహరికి వరంగల్ ప్రజలు గుణపాఠం నేర్పవలసిన అవసరం ఉన్న దని ఆయన అన్నారు. మాదిగలకు తీరని ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీపై రాష్ట్రంలోని బీసీ, ఎస్సీలను ఏకంచేసి తగిన బుద్ధి చెప్పేలా కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షులు గద్దల సుకుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద కుమార్, వరంగల్ జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయవృత్తి మహోన్నతమైనది : ఎంఈవో

నవతెలంగాణ-శాయంపేట



విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయ వృత్తి మహోన్నత మైనదని ఇంచార్జీ ఎంఈఓ ఎస్.రమాదేవి అన్నారు. శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎం చిదురాల శశికళ దేవి పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం శనివారం జరగగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు. అనంతరం శశికళ దేవి దంపతులను మండల పరిధిలోని ఉపాధ్యా యులు, ఉపాధ్యాయసంఘాల బాధ్యులు పూలమాలలు, శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ వెంకటేశ్వర రా వు, పిఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కాంప్లెక్స్ హెచ్ ఎం మాధవి, చంద్రమౌళి, శ్రీలత, రాజా యుగంధర్, బానోతు సుధాకర్ రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడియం, అరూరి ఒకేతాను ముక్కలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆరూరి రమేష్, కడియం శ్రీహరిలు ఒకేతాను ముక్కలు అని ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ అన్నారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ పదేళ్ల అధికారం పార్టీలో ఉండి వరంగల్ ప్రజలకు ఏమీ చేయని కడియం శ్రీహరి, ఆరూరి రమేష్ లకు వరంగల్ ప్రజలను ఓట్లు అడిగే నైతికత లేదు అని అన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన ఆర్పీఐ ద్వారా మాత్రమే దళిత బహుజనులకు హక్కులు సాధించబడతాయని తెలిపారు. రాష్ట్రంలో మూడు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్నామని మాదిగ బిడ్డగా మాదిగ ప్రయోజనాల కోసం పనిచేసే తనను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్పిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

21న చదరంగ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నందు గల తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి కన్నా తెలిపారు. ఈ పోటీల్లో 2008 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అర్హులని ఇందులో గెలుపొందిన వారిలో నలుగురు బాలురు, నలుగురు బాలికలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అండర్-7 విభాగంలో 2017 జనవరి 1లోపు జన్మించిన వారు అర్హులన్నారు. వివరాలకు నిర్వహణ కార్యదర్శి కన్న 9059522986 సంప్రదించాలన్నారు.

సామాజిక న్యాయంకోసం కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- సామాజిక ఉద్యమాలకు సంఘీభావ నిధి సేకరణ







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీజేపీ పాలనలో దేశంలోసామాజిక అసమానతలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని సామాజిక న్యాయం కోసం కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు ఏప్రిల్ మాసంలో సామాజిక ఉద్యమాలను నడిపిన జ్యోతిబాపూలే బాబు జగ్జీవన్‌రావు, డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బీటీ రణదీవేలాంటి మహోన్నతులు పుట్టిన నెలలో సామాజిక న్యాయం కోసం అసమానతలు అస్పృశ్యతలేని సమాజం కోసం సిఐటియు దేశ వ్యాప్తంగా పోరాటం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా శనివారం కాకతీయ యూనివర్సిటీలో సామాజిక ఉద్యమాలు నడపడం కోసం ఉద్యోగులు కార్మికుల వద్ద నుండి సంఘీభావనిధి సేకరణ చేయడం జరుగుతుందని వసూలు చేసిన నిధిని సామాజిక ఉద్యమాలు నడుపుతున్న సంస్థలకి సంఘాలకి అందజేస్తామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లుదాటినా కూడా దేశంలో ఇప్పటికీ అంటరానితనం రెండుగ్లాసుల పద్ధతులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కులం, మతం, ఆధారంగా ప్రజల మధ్యన విభజన చేస్తూ బీజేపీ రాజకీయపబ్బం గడుపుతోందని కుల, సమాజం ఉండాలని బీజేపీ కోరుతుందని దీనిని కార్మికులు ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో ఇప్పటికీ తమకు నచ్చినట్టు జీవించడం తనకు నచ్చిన ఆహారం తినే స్వేచ్ఛ లేదని అన్నారు. భారత రాజ్యాంగంలో అందరికీ సమానమైన హక్కులు ఉండాలని ఉన్న వాటిని అమలు చేయడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మెట్టు రవి కచ్చకాయల చిరంజీవి ఆకు తోట రామచందర్, దేశిని రవికుమార్, సందీప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ఓడిద్దాం...రాజ్యాంగాన్ని గెలిపిద్దాం : సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మనువాదాన్ని ఓడించి రాజ్యాంగాన్ని గెలిపించి మహనీయులు జ్యోతి బాపూలే, అంబేద్కర్‌బాటలో నడుద్దామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ ప్రసూతి దవాఖానా కాంట్రాక్టు వర్కర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులను స్మరించుకునే మాసం అని బీటీ రణదివే, జ్యోతి రావు పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులు చేసిన పోరాటాలు, ఉద్యమాలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకో వాలన్నారు. సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే మహిళా జాతి విముక్తి కోసం, మహిళల చదువు కోసం కషి చేశారన్నారు. ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కుల వివక్షత, అంటరానితనం, అసమానతలపై పోరాడారని భారతదేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చి భారతదేశ దశ దిశను మార్చిన మహోన్నత వ్యక్తి అన్నారు.

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కార్మికుల వద్ద పేద ప్రజల వద్ద సామాజిక సంఘీభావ నిధి వసూలు చేస్తున్నామని ఈ నిధి ద్వారా కార్మికులు, సమాజంలో అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నటువంటి గిరిజన సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆవాజ్, మహిళ సంఘాలకు సీఐటీయూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఆర్థికంగా, హార్దికంగా చేయూతనిస్తూ వారు చేస్తున్న పోరాటాలకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎంహెచ్ సీఐటీయూ నాయకులు అనిల్, కళావతి, కోమల, పుష్ప, రాజులతోపాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మున్సిపల్ యూనియన్ సంఘీభావనిధి సేకరణ.

డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వార్షికోత్సవ సందర్భంగా దళిత గిరిజన మహిళలపై జరిగే కుల వివక్ష, అంటరానితనం, దాడులు, దౌర్జన్యాలకు, వ్యతిరేకంగా జరిగే సామాజిక ఉద్యమాలకు సంఘీభావ నిధి హనుమకొండ 55వ మున్సిపల్ డివిజన్లో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ నాయకత్వంలో సేకరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దళిత, గిరిజన, మహిళలపై ఈ రంగంలో చూసిన కుల వివక్ష అంటరానితనం దాడులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో పాలక వర్గాలు చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. పరకాల పట్టణంలో సఫాయి విధులు నిర్వహిస్తూ దాహం వేసి మంచినీళ్లు అడిగినందుకు దళిత మహిళా కమలపై కుల వివక్ష అంటరానితనం పేరుతో కులం పేరుతో దూషిస్తూ దారుణంగా దాడి చేసి తలకాయకు గాయం చేయడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా పరకాల పట్టణంలోని, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దాడి చేసిన అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టివ్, ఇతర సెక్షన్లు కేసు పెట్టించేంతవరకు ధైర్యంగా మున్సిపల్ సఫాయి కార్మికులు పోరాడాలన్నారు.

ఆ విధంగా దేశంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా జరిగే దాడులు దౌర్జన్యాలకి అంతులేకుంట పోతుందని, సామాజిక సంఘాలకు ఆర్థికంగా తోడ్పాటున అందించేందు కు సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ నిధి వసూలు చేసి ఇవ్వాలని ఇచ్చిన పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా సిఐటి మునిసిపల్ యూనియన్ ఆధ్వర్యంలో నిధి సేకరించడం జరిగిందని టి.ఉప్పలయ్య అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, జవాను సురేషు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ ఏం చేశాడని ఓటు వేయాలి : కడియం, నాయిని



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి ప్రధాని మోడీ మనకు ఏం చేశాడని ఓట్లు వేయాలి దేశంలో అభివృద్ధి చేయకుండా కేవలం కుల,మతాల మధ్య చిచ్చుపెట్టి మళ్లీ అధికారంలోకి రావడానికి బిజెపి కుటిల ప్రయత్నం చేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని డీ కన్వెన్షన్ హాల్‌లో నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశ ప్రధానమంత్రి ఏం చేసాడని గెలిపించాలో చెప్పాలని ప్రశ్నించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ మహిళల పై దాడులు పెరిగినందుకు ఓటు వేయాలా తెలంగాణ అభివృద్ధికి చేసిందేమిటో చెప్పాలని ఏ ముఖం పెట్టుకొని తెలంగాణ ప్రజలను ఓటు అడుగుతున్నారో వారే చెప్పాలని అన్నారు. మళ్ళీ నరేంద్ర మోడీవస్తే పేద ప్రజలకు, ముస్లిం ప్రజలకు ఎంతనష్టం జరుగుతుందో భయమేస్తుందని ప్రతి ముస్లింను టెర్రరిస్ట్‌గా చిత్రీకరించే కుట్రలు జరుగుతున్నది నిజం కదా అని అన్నారు. అంబేద్కర్, దళితులను గౌరవించని బీజేపీకి గట్టిగా బుద్ధిచెప్పాలన్నారు. కడియం కావ్యను భారీమెజారిటీ గెలిపించాలని కోరారు.

పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ రాజకీయా లకు నేను కొత్త కావచ్చు కానీ ప్రజలకు సేవ చేయడంలో మాత్రం కొత్త కాదని అన్నారు. ప్రజలకు సేవ చేయడం మా నాన్న నుంచి నేను నేర్చుకున్నానని అన్నారు. ఆరూరి రమేష్‌కు ఓటమి భయం పట్టుకుందని ఎప్పుడు లేని కుల, మతం, ప్రాంతం పేరుతో భావోద్వేగ రాజకీయాలకు ఆజ్యం పోసేందుకు కుట్రలు చేస్తున్నారని, రమేష్‌కి వర్ధన్నపేటలో తిన్న భూములు సరిపోలేదని వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఆరు నియోజకవర్గంలో వున్నా భూములు లాక్కొడానికి ఒక దొంగ మీ ముందుకు వస్తున్నాడు అతనిని ఓడించాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధి మనం నాలుగు నెలలో చేసి చూపిస్తున్నామని కడియం కావ్యకి 50వేల మెజారిటీ రావాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నర్సంపేట ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేరాలంటే ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పిసిసి సభ్యులు రియాజ్, నమిండ్ల శ్రీనివాస్, బోదీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకన్న, పోతుల శ్రీమాన్, నెక్కొండ కిషన్ కవిత, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి, ఎన్ఎస్ఈ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ఫార్మసిస్ట్ తొలి వైద్యుడు : గాదె

- టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకావిష్కరణ
- డాక్టర్ శరవణ భవకు ఘన సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రోగులకు ఫార్మసిస్ట్‌నే తొలి వైద్యుడు అని డీన్ ఆచార్యం గాదె సమ్మయ్య అన్నారు. శనివారం హనుమకొండ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకావిష్కరణ, డాక్టర్ శరవణ భవకు ఘన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్‌లపాత్ర చాలా ముఖ్యమైనదని, కీలక పాత్ర వహిస్తుందని, 100 శాతం ఫార్మసిస్టుల చేత ఔషధాలు డిస్పెన్సస్ చేయబడినచో ప్రజల ఆరోగ్యానికి 100 శాతం భద్రత ఉంటుందన్నారు. ఈ పుస్తకాన్ని రచించిన శరవణ భవలాంటి అధ్యాపకులు యూనివర్సిటీకి వీరి సేవలు ఎంతో అవసరమని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్, ప్రొఫెసర్ నరసింహరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ బి శివసుబ్రమణ్యం, ప్రముఖ కార్డియాలజిస్ట్ మమతారెడ్డి ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ మానస సౌమ్య భద్రకాళీ దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, శ్రీదేవి, సహజ, వైస్ ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సిహెచ్.దేవేందర్‌రెడ్డి, సెక్రటరీ,కరస్పాండెంట్ డిసెంబర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డాక్టర్ సిహెచ్.వాహినిదేవి, అకాడమిక్ డైరెక్టర్ వాగ్దేవి కాలేజస అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి ముత్యాలపల్లి గ్రామంలో గోడిషాల రామకృష్ణ అక్రమంగా మద్యం నిలువచేసి అమ్ముతుండగా ఎస్సై కొంక అశోక్ దాడి చేసి రూ.9880లు విలువ చేసే అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యారంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించి మేనిఫెస్టోల్లో చేర్చాలి

సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-హనుమకొండ

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ రాజకీయ పార్టీలు విద్యారంగాన్ని ప్రాముఖ్యతా రంగంగా గుర్తించి విద్యారంగం అభివద్ధికి చర్యలు చేపడుతామని స్పష్టంగా ప్రకటించాలని అఖిల భారత విద్యా హక్కు వేదిక అధ్యక్ష వర్గ సభ్యులు, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండలోని అంబెడ్కర్ కూడలిలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ వరంగల్ హనుమకొండ జిల్లాల ఆధ్వర్యంలో అఖిల భారత విద్యాహక్కు వేదిక రూపొందించిన విద్యారంగ పీపుల్స్ మేనిఫెస్టో ప్రతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలోని బాలబాలికలు అందరికీ సమాన అవకాశాలు గల నాణ్యమైన విద్య ప్రభుత్వ రంగంలో అందించాలని దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తున్న అఖిలభారత విద్యాహక్కు వేదిక భారత ప్రజల తరపున ఎన్నికలలో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలకు విద్యారంగా పీపుల్స్ మేనిఫెస్టో రూపంలో ప్రధానమైనటువంటి డిమాండ్లను రాజకీయ పార్టీల ముందుంచిందన్నారు. ఈ డిమాండ్లను తెలంగాణ రాష్ట్రంలోని విద్యా పరిరక్షణ కమిటీ కూడాప్రజల్లోకి తీసుకువెళ్లి రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తున్నదన్నారు. విద్యారంగంలో వ్యాపారీకరణ, మతతత్వం, కేంద్రీకరణ, సామాజిక వివక్షకు నెలవుగా ఉన్న జాతీయ విద్యా విధానం 2020, జాతీయ కరికులం ఫ్రెంవర్క్- 2023ను రద్దుచేసి కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఈ సమావేశానికి హాజరైన ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా మనదేశంలోనే అంతరాలతో కూడిన విద్యావ్యవస్థ అమలు చేయబడుతున్నదని, తద్వారా సమాజంలో అనేక అసమానతలు, వివక్ష నేటికి కొనసాగుతున్నాయన్నారు. సమాజ అభివృద్ధికి అంతరాలు లేని, నాణ్యమైన విద్యయే పరిష్కారమని అందుకు ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా భాద్యులు వెంకట్ రెడ్డి, నర్సింహారావు, విముక్త చిరుతల కచ్చి రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివా, డాక్టర్ ఎం.గంగాధర్, ఎడమ శ్రీనివాస్ రెడ్డి, అటుకుల శ్రీనివాస్ రెడ్డి, కడారి భోగేశ్వర్, రావుల రమేష్, జిల్లా బాధ్యులు కె.శ్రీనివాస్, ఎం.రఘుపతి, జి.వెంకటేశ్వర్లు, ఎ.గోవిందరావు, కె.యాకయ్య పి.మనోజ్ కుమార్, టి.సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

మార్వాడి యూనివర్సిటీలో నాణ్యమైన విద్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మార్వాడి యూనివర్సిటీలో నాణ్యమైన విద్య అందరికీ అందుబాటు ధరలో అందిస్తూ విద్యార్థి దశలోనే మంచి ప్యాకేజీ తో ఉద్యోగాలు సాధించే విధంగా కషి చేస్తుందని మార్వాడి యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేష్ పటేల్ అన్నారు. హనుమకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్వాడి యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని రాజేష్ పటేల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో గుజరాత్ లోని రాజ్కోటిలో ప్రారంభించబడి గుజరాత్ విద్యార్థులతో పాటు దేశ విదేశాల నుండి అనేకమందికి విద్యను అందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. బ్రాంచ్ మేనేజర్ రేఖ మాట్లాడుతూ మార్వాడి యూనివర్సిటీ కి సంబంధించిన సమాచారం స్థానికంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో వరంగల్లో మొట్టమొదటిసారి మార్వాడి యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మరింత సమాచారం కోసం 9059077253 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

దళారులకు ధాన్యం తక్కువ రేటుకు అమ్మొద్దు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్

నవతెలంగాణ-లింగాలఘనపురం



రైతులు వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ రేటు అమ్మి మోసపోవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం మండలం లోని చీటూరు వరి కొనుగోలు కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి, వినోద్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల పంపిణీ అధికారి రోజారాణి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ. 2203 (ఒక క్వింటా కు) కొనుగోలు కేంద్రాలో అమ్మాలని సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, అపూర్వ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జనగామ

ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

నాయీ బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



నాయీ బ్రాహ్మణులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైఖ్య, సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ అవకాశంతో పాటుగా, కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవుల్లో పోటీ చేసేందుకు నాయీబ్రాహ్మణులకు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యక్షులు కొలిపాక సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, శ్రీహరి, వేణు గోపాల్, విజేందర్, శ్యాం, కిరణ్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



పార్వతీ రామలింగేశ్వరస్వామి కళ్యాణం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని మాటేడు గ్రామంలో పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు అతి పురాతనమైన అతి ప్రాచీనమైన 11వ శతాబ్ది కాకతీయుల కట్టడాల లో ఒకటైన మాటేడు రామలింగేశ్వర రాధా వేణుగోపాలస్వామి వారి ఆలయాల్లో ప్రతి సంవత్సరం ఉగాది మొదలుకొని శ్రీరామనవమి వరకు ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది ఈ కార్యక్రమంలో భాగంగా సుంకరనేని సునీత పినాకపాణి దంపతులు నూతన పంచలోహ శివపార్వతుల విగ్రహాలను సంప్రోక్షణ, అభిషేకాలు చేపించి, గ్రామంలో ఊరేగించి దేవతామూర్తులకు కళ్యాణం జరిపించి దేవాలయానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమం లో కన్యాదాతలు సుంకరనేని సునీత పినాకపాణి దంపతులు, కలువకొలను ఝాన్సీ నరేన్ రాజు దంపతులు, దుర్గరాజు లక్ష్మి బాపేశ్వరి రజనీకాంత్ దంపతులు వ్యవహరించారు. కళ్యాణ తంతును వేద బ్రాహ్మణులు రమేష్ శర్మ ,శివశర్మ ,శ్రీనివాస్ శర్మ, శ్యామ్, క్రాంతి నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. ఉగాది నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో చండీ గణపతి, నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఏప్రిల్ 10,11,12 తేదీలలో మూడు రోజుల పాటు అద్భుతంగా వేద బ్రాహ్మణులచే, యజ్ఞయాగాదులచే నిర్వహించారు, గ్రామంలోని భక్తులు అత్యధికంగా వచ్చి నూతనంగా ప్రతిష్ట చేసిన విగ్రహాలకు జలాభిషేక, ధాన్యాభిషేక , పూలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ ఎండోమెంట్ అధికారి కవిత మరియు దేవాలయ ఈవో వేణుగోపాలచారి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, లేగల వెంకటరెడ్డి, శాంతా, సీతారాములు, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ రాజు, నరసింహ రెడ్డి, మహంకాళి రమేష్, కొమరారెడ్డి, సముద్రాల శ్రీనివాస్, అమతరెడ్డి, తాళ్ళ బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు పంపిణీ చేస్తున్న పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ మునిగెల రాణి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం స్కూల్ డే సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని అన్నారు. గర్భిణులు ఆకుకూరలు, గుడ్లు, పోషకాహారం తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. పౌష్టికాహారం అంగన్ వాడీ కేంద్రాలతో సాధ్యపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు మెంబర్ కోతి వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు సోమేశ్వర్ అన్నారు. వెంకన్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మతి చెందాడు. దీంతో వెంకన్న కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి అతడి మతదేహం వద్ద పుష్పగుచ్చంతో నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, మండల నాయకులు ఎదునూరి మదర్, గ్రామ యూత్ అధ్యక్షులు ముస్కు రాము, లొంక సురేష్, జనార్దన్, కుమార్, మల్లయ్య రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనలో ప్రముఖులు

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని బంగ్లాపల్లె గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న భూ లక్ష్మీ, బొడ్రాయి ఆంజనేయస్వామి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, మాజీ రైతు ఋణవిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు, వరంగల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య లు వేరువేరుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ఈ పండుగ వాతావరణంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ ఏడాది వర్షాలు అనుకూలంగా కురిసి పాడి పంటలు సంవద్ధిగా పండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంగరంగ వైభవంగా జరిగిన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేసేందుకు కషి చేసిన కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి

ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ జనగామ



ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు , ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కషి చేయాలని టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పహ అనే లక్ష్యాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కషి చేయాలి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో బడిబాట ద్వారా గ్రామాల్లో గడపగడపకు తిరిగి విద్యార్థులను నమోదు కషి చేస్తామన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లలకు విద్యనందిస్తూ బడులను బలోపేతం చేసుకోవాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించాలన్నారు. అంతకుముందు టీఎస్ యూటీఎఫ్ పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు ఉప్పలయ్య ఆవిష్కరణ చేసి యుటిఎఫ్ పతాకానికి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కష్ణ, శ్రీహరి, మండలాల బాధ్యులు, శ్రీనివాస్, కనకయ్య ఉప్పలయ్య, దామోదరరెడ్డి, భాస్కర్, నర్సింహులు, సద్గుణచారి, నర్సింహులు, రవీందర్, రాజమల్లు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, బాల రాజు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : మండల కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షురాలు టీ హేమలత, జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, జిల్లా అకాడమిక్ సెల్ కన్వీనర్ తోట వెంకట్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు షాగ నర్సయ్య, నేతి కొండయ్య హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షురాలు పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇంకా పాత పిఆర్సి బకాయిలు విడుదల చేయలేదని, నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు ట్రాన్స్ఫర్లు, ప్రమోషన్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, ఉపాధ్యక్షురాలు ఆర్ సరస్వతి, వై విజయరాణి, ట్రెజరర్ గంధసిరి ప్రసాద్, తమ్మి మధు, కూటిగంటి శ్రీనివాస్, అశోక్, యాదగిరి, దేవరుప్పుల మండల బాధ్యులు ముడిదే రాము, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడితే చర్యలు

సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించండి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ధాన్యం కొనుగోలులో ఎవరైనా కోతలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సకాలంలో మిల్లర్లు సీఎంఆర్ రైసును అప్పగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని మండలాల రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్‌తో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్. చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు. ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని లారీ కాంట్రాక్టర్స్‌ను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం చేయరాదన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ 35 శాతంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజారాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీసీఎస్‌లు శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

రూ.300 కూలి పడేలా పనులు చేయాలి

100 రోజులు పని దినాలు కల్పించాలి

పెండింగ్ బిల్లులన్నీ 15 రోజుల్లో క్లియర్ అవుతాయి

ఎంపీడీవో ఎల్ భాస్కర్

నవతెలంగాణ-గణపురం



ఉపాధి హామీ కూలీలు 100 రోజులు పనులు చేయాలని ఎంపీడీవో ఎల్. భాస్కర్ అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువులో జరుగుతున్న పూటిక తీత పనులను ఇంచార్జ్ ఏపీవో రాజు టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్ తో కలిసి పరిశీలించారు కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు పోస్టల్ అధికారులు డబ్బులు ఇవ్వడంలేదని ఎంపీడీవో దష్టికి తీసుకువెళ్లగా 15 రోజుల్లో క్లియర్ అవుతాయని చెప్పారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు 100 రోజులు పని దినాలు కల్పిస్తామన్నారు. ఏప్రిల్ మొదటి నుండి ప్రభుత్వం 300 రూపాయలకు కూలి రేటు పెంచిందన్నారు కొలతల ప్రకారం 300 రూపాయలు పడే విధంగా ఉపాధి కూలీలు పనులు చేయాలన్నారు ప్రతి ఒక్కరు నాలుగు గంటల పాటు పనులు చేయాలన్నారు పని ప్రదేశంలో టెంటు మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు వసతులు కల్పించామన్నారు. ఉదయం ఆరు గంటల నుండి 10 గంటల వరకు పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బహుజనుల చైతన్యం కోసమే మహనీయుల స్ఫూర్తి దీక్ష

బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ బాధ్యుడు పుట్ట మధు

నవతెలంగాణ-మహదేవపూర్



మహనీయుల పవిత్ర మాసం సందర్భంగా మహనీయుల స్ఫూర్తి దీక్షలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ బాధ్యులు పుట్ట మధూకర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బహుజనులకు రాజ్యాధికారం అంతిమ ఆలోచనగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రోజు ఏప్రిల్ 11న 16మంది నాయకులతో మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించినట్టు తెలిపారు. అంబేద్కర్ జయంతి వరకు ఈ దీక్ష కొనసాగుతుందన్నారు. మహనీయుల ఆశయాలు, ఆకాంక్షలు ఈ నియోజకవర్గంలోని అట్టడుగు వర్గాలైన ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అర్థం చేయించడానికి ఎనిమిది ఏండ్లుగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.ఈ దీక్ష స్వీకరించిన వారందరికీ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపుతో పాటు నాయకులు అందరూ కలిసి భోజనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు,తగరం శంకర్ లాల్,సీనియర్ నాయకులుమాజీ సర్పంచ్ శ్రీపతి బాపు పెండ్యాల మనోహర్,లింగాల రామయ్య, అలీం ఖాన్, రమేష్ ప్రకాష్ జాగతి మహేష్‌ఒడేటి సప్న సీనియర్ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావు 25వ వర్ధంతి

నవతెలంగాణ-మహదేవపూర్



మండల కేంద్రంలో శనివారం మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాణి రామారావు, జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్, యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్, పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పద్మ, ఎంపీటీసీ సుధాకర్, నాగరాజు, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు ఆధ్వర్యంలో శనివారం శ్రీపాదరావు 25వ వర్ధంతి వేడుకలు మండలంలోని కొయ్యూర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంథని నియోజకవర్గ అభివద్ధికి అహర్నిశలు కషి చేసి, ప్రజల హదయాల్లో నిలిచిన చిరస్మరణీయులు శ్రీపాదరావుని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, తిరుపతిరావు, బొమ్మ రమేష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొండా రాజమ్మ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు రాజునాయక్, ప్రభాకర్‌రెడ్డి, మమత, ఎంపీటీసీ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

సీఎం రేవంత్‌రెడ్డిని శని వారం స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ ఇంచార్జీ సింగ`పురం ఇందిర మర్యాద పూర్వ కంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలో ఇటీవల కడియం శ్రీహరి చేరగా, వరంగల్ లోక్‌సభ నియో జక వర్గ అభ్యర్థిగా కడి యం కావ్య ఎంపిక కావడంతో ఎంపీ ఎన్నికల్లో కావ్య గెలుపుకు సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరకు సూచించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

11 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలో 11ఐకెపి కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ఏపీఎం నరేందర్ తెలిపారు. మండలంలోని మంచ్చిప్పుల, లక్ష్మీనారాయణపురం, శాతాపురం, పెద్దతండా ఎస్, అయ్యాంగారిపల్లె, బమ్మెర, దుబ్బతండా, రాఘవాపురం, కొండాపురం, బికేనాయక్‌తండా, తీగారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.వరిధాన్యం 17శాతం తేమ తగ్గకుండా కొనుగులు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.



వరంగల్ 'బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుదీర్‌బాబును గెలిపించాలి'

నవతెలంగాణ-లింగాలఘనపురం

వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌బాబును పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని క్లస్టర్ ఇంచార్జిలు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం వరంగల్ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం మండలంలోని కళ్లెం క్లస్టర్ పరిధిలోని సిరిపురం, మాణిక్యపురం, ఎనబావి, మందోనిగూడెం, నాగారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో క్లస్టర్ ఇంచార్జ్‌లు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్, ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, కిరణ్, మండల సీనియర్ నాయకులు చౌదరిపల్లి శేఖర్, ఎదునూరి వీరన్న, డైరెక్టర్ గువ్వల రవి, బూడిద రాజు, తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడాలి

సీనియర్ వైద్యులు డాక్టర్ రాజమౌళి

నవతెలంగాణ-జనగామ

దేశాన్ని బీజేపీ మతత శక్తుల నుంచి కాపాడటం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సీనియర్ వైద్యులు డాక్టర్ రాజమౌళి అన్నారు. బీజేపీ మతతత్వ పార్టీతో దేశానికి ప్రమాదం ఉందని గ్రహించిన డాక్టర్ రాజమౌళి శుక్రవారం జిల్లా కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని జనగామ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ దేశాన్ని ఆర్థిక ప్రగతిలో నడిపించాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రధానంగా బడుగు బలహీన దళిత వర్గాల హక్కుల రక్షణ కాంగ్రెస్ తోటే సాధ్యమని తను ఆ పార్టీలో చేరినట్లు తెలిపారు. నేడు ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జనగామ జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు మేధావులు విద్యావంతులు అంబేద్కర్ వాదులు వివిధ దళిత గిరిజన సంఘాల నాయకులు తాము కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి శ్యామలకు కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుతో పాటు ఆ పార్టీ సమగ్ర అభివద్ధి కోసం కషి చేస్తానని తెలిపారు.



తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

జడ్పీ సీఈవో విజయలక్ష్మి

నవతెలంగాణ-చిట్యాల

ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జడ్పీ సీఈఓ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని ఎంఈఓ స్కూల్ హెచ్‌ఎం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చైర్మన్ పిఎస్ఎస్ సమావేశంలో పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో తాగునీరు సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. నీటి సమస్య ఉంటే వెంటనే అధికారుల దష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ ఎంఈఓ రఘుపతి ఎంపీఓ రామకష్ణ పిఆర్ఏఐ నరిగ తిరుపతి ఆర్డబ్ల్యూసీఏఐ అనిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోగోట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో మహా జాతరలో కొంతమంది వ్యక్తుల మొబైల్ ఫోన్లు కొద్దిరోజుల క్రితం చోరీకి గురయ్యాయి. దీంతో ఆ బాధ్యులు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకున్నారు. మండల ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ట్రేస్ అవుట్ చేసి చోరీకి గురైన సెల్‌ఫోన్‌లను శనివారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్లో నార్లపూర్ గ్రామపంచాయతీ ఎలుపాక గ్రామానికి చెందిన జజ్జరి రాకేష్, నల్లబెల్లి మండలం లెక్కలపల్లి గ్రామం ఎద్దు రామ్మూర్తి, కాటారం మండలం ఆవుల వెంకటేష్ అనే బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న మిగతా వారిని కూడా అతి త్వరలోనే దొరకబట్టి అందజేస్తామని తెలిపారు. ఈ మేరకు బాధితులు పోలీసులందరికీ కతజ్ఞతలు తెలిపారు.

సామాజిక సంఘీభావ నిధి వసూలు

నవతెలంగాణ-మహబూబాబాద్



సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక సంఘీభావ నిధి వసూలు చేసినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి కుమ్మరి కుంట నాగన్న తెలిపారు. శనివారం మహబూబాబాద్‌లోని వివిధ సెంటర్లలో నిధులు సమీకరించారు. నాగన్న మాట్లాడుతూ సుమారు కోటి మంది కార్మి కులు వివిధ రంగాలలో పని చేస్తున్నారని, కానీ వారికి పని భద్రత, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించలేదన్నారు. 50ఏండ్లు దాటిన ప్రతికార్మికుడికి రూ.5వే పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బిల్డింగ్ రంగ కార్మికులకు గతంలో ఇచ్చేదానికంటే ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసం దుర్గారావు, లక్ష్మణ్, లాలుహేమ, రవి, శ్రీను, రాజు, ప్రసాద్, వీరస్వామి, రాజు, బాలు, వెంకన్న, సేవియా, నవీన్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలకు నెంబరు ప్లేట్లు కలిగి ఉండాలి

నవతెలంగాణ-గార్ల



వాహనదారులు ట్రాఫిక్ నిబంధ నలను కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తమ వాహ నాలకు నెంబర్ ప్లేట్లను తప్పకుండా కలిగి ఉండా లని ఎస్సై జీనత్ కుమార్ అన్నారు.స్థానిక మర్రిగూడెం క్రాస్ రోడ్డులో ఎస్సై జీనత్ కుమార్ అధ్వర్యంలో శనివారం వాహ నాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతీ వాహన దారుడు రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రిజిస్ట్రేషన్ పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్యామ్ తదితరులు ఉన్నారు.



ఎంపీ ఎన్నికల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటుఎన్నికలు సజావుగా సాగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఏటూరునాగారం ఐ.టి.డి.ఎ. పి.ఓ చిత్రామిశ్రా, భద్రాచలం ఎ ఎస్పీ, ట్రైనీ ఎస్పీ లతో కలిసి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా ప్రతి పోలింగ్ కేంద్రాలలో, కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులైన కరెంటు, ర్యాంపులు, టాయిలెట్లు, త్రాగునీరు తదితర పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై దష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎన్నికలు సాఫీగా సాగేందుకు చర్యలు చేప ట్టాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్యాఆర్డీఓలు అలివేలు, నరసింహారావు, ఎఆర్ఓలు, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.



మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

ఎఫ్ఎంఎంఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్ శిరీష

నవతెలంగాణ-మరిపెడ

మానవ అక్రమ రవాణాలను నిర్మూలించాలని ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ మరిపెడ మండల కోఆర్డినేటర్ నీరుడు శిరీష అన్నారు. శనివారం అబ్బాయి పాలెం గ్రామంలో ఎఫ్ ఎంఎం ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో శిరీష మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాలికల కిడ్నాప్ అరికట్టాలని, మహిళలపై అసాంఘిక అశీలత ప్రదర్శించిన వారిపై క్రైమ్ బ్రాంచ్ సైబర్ నేరం కింద ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు. ప్రమాదంలో ఉన్న సందర్భంలో 100,1098,181,1930 నెంబర్లకు డయల్ చేయాల న్నారు. అంతేగాక మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ పరంగా అభివద్ధి చెందాలని కోరారు. ఈ సదస్సులో చింతమల్ల సుగుణ, మీసాల సావిత్ర, దార్ల పాపమ్మ పెరమళ్ళ సుభద్ర, కాపర్తి భాగ్యమ్మ, పాపర్తి ప్రమీల, మెరుగు లచ్చమ్మ, కందుల స్నేహ, ఇస్తారు, సుచిత్ర, గోపిక, తదితరులున్నారు.



ఐఎన్‌టీఎస్ఓలో 'శ్రీ చైతన్య' ప్రతిభ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

జాతీయ స్థాయి ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో కేసముద్రం శ్రీ చైతన్య విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కోలా రాందాస్ అన్నారు. ఈ పరీక్షకు 148 మంది విద్యార్థులు హాజరుకాగా 119మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. ఎనిమిదో తరగతికి చెందిన వి. చైత్ర బ్రాండ్ సెకండ్ బహుమతిగా స్మార్ట్ వాచ్‌ని గెలుపొందారు. ఏడో తరగతికి చెందిన రోహిత్ మూడో బహుమతి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ సుధాకర్, ఉపాధ్యాయులు కొమ్మాల వెంకటరెడ్డి, రాజేష్, సుమన్, కుమార్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.



శ్రీ దుర్గా రామలింగేశ్వరస్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రిగూడెం గ్రామంలో దర్గా షరీఫ్ శ్రీ బాలాజీ, శ్రీ దుర్గా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 18వ తేదీ నుండి రెండు రోజుల పాటు జాతర ఉత్సవాలు నిర్వహించనున్న నట్లు ఆలయ పూజారి భూక్య కాంతారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ దేవాలయంలో 18న గురువారం శ్రీ బాలాజీ, భావు సింగ్ బాబా, రామ్ సింగ్ బాబా లకు పూజలు నిర్వహించి, భోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తామని, 19వ తేదీన శుక్రవారం హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి మల్బూర్ షావలీల జాతర ప్రారంభమవుతాయని తెలిపారు.ప్రతి ఏటా అంగరంగవైభవంగా నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

రాజీ లేని పోరాటాల రథసారధి యూటీఎఫ్

జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యా రంగా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరా టాలు చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఎఫ్) అని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఎం ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ పాల్గొని ఉద్యమ పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, కులాలు, మతాల అంతరాలను అధిగ మించి రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే ఆశయంతో చారిత్రక అవ సరంగా ఏర్పడిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) లక్ష్యాలు, ఆశయాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) పురోగమిస్తున్నదని అన్నారు. హక్కులు, బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా, అధ్య యనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో దశాబ్ద కాలంగా సేవలందిస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతూ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సంఘం టీఎస్ యూటీఎఫ్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తూ అందరి మన్ననలు పొందుతున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కే రాజశేఖర్, యు సురేష్, ఉపాధ్యాయులు ఏం శ్రీధర్ ప్రదీప్ కుమార్ మల్లయ్య, వీరన్న పాల్గొన్నారు.

తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ అన్నారు. టిఎస్ యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం కార్య క్రమాన్ని తొర్రూరు కేంద్రంలో జిల్లా కార్యదర్శి కె భిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సింహాస్వామి ఉద్యమ పతాకావిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ హాజరై మాట్లాడారు. కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు ఎ మురళీకష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, జిల్లా కోశాధికారి కె నాగమల్లయ్య, వివిధ మండలాల బాధ్యులు యు వెంకటేశ్వర్లు, గుర్రం శేఖర్, కె యాకయ్య, కె వంశీ కష్ణ, ఓ చైతన్య , జంపన్న, ఎం శ్రీనివాస్ రెడ్డి, పిఎస్ స్వామి, కె లింగరాజు, ఆర్ విజయ్ కుమార్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనసరి రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ రవీందర్, కార్యదర్శి పిండి అనిల్‌కుమార్, మహిళా కార్యదర్శులు పులుసం శ్రీలత, వజ్జ భాగ్యలక్ష్మి, పాయం బ్రహ్మం, కన్వీనర్ పిట్టల సూర్య నారాయణలు పాల్గొన్నారు.

గార్ల: ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు యూటిఎఫ్ నిరంతరం ఉద్యమాలు చేస్తుందని యూ టి ఎఫ్ మండల అధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్ అన్నారు. యూటీఎఫ్ దశమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం ఆ సంఘం సీనియర్ నాయకులు జి.భద్రునాయక్ సంఘం జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తులసీదాస్, ప్రధానో ఫాధ్యాయురాలు కోటేశ్వరి, నాయకులు మధు, ఎల్లయ్య, చంద్రసింగ్, రాము, శ్రీనివాస్, అనురాధ, లక్ష్మీదేవి, రజని ఉన్నారు.

మహిళా ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వైద్యాధికారి బానోతు కళావతి భాయ్

పీహెచ్‌సీలో సెలైన్ బాటిళ్లు, మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలన

నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ- దంతాలపల్లి



మహిళల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా వైద్య సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి బానోతు కళావతి భాయ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్య శ్రేయసే కర్తవ్యం గా ప్రతి మహిళల పట్ల ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహణ సక్రమ రీతిలో జరగలేదని, మహిళలకు వైద్య పరీక్షలు ఉత్తీమాటేనా అనే కథనం నవతెలంగాణ దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా వైద్యాధికారి బానోతు కళావతి భాయ్ హాస్పటల్లో మందుల నమోదు రిజిస్టర్లను, పరిశీలించి 4105 బ్యాచ్ నెంబర్‌లో గల ఆర్ఎల్ బాటిల్‌ను తనిఖీ చేశారు. 2020 ఆర్థిక సంవత్సరం నుంచి 2024 మే 13 వరకు పంపిణీ చేసిన స్టాక్ రిజిస్టర్‌ని తనిఖీ చేయగా 4105 ఆర్ఎల్ సెలైన్ బాటిల్ తమ ఆస్పత్రిది కాదని మీడియాకు తెలిపారు. ఆర్ఎల్ లీకేజీతో ఫంగస్ వ్యాపించి అనారోగ్యానికి కారణమైన మందులపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లను నిబంధనల ప్రకారం టెస్టులు చేసి సంబంధించిన మందులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. రోజువారిగా వస్తున్న ఓపి సంఖ్యను పెంచాలని, నాణ్యత ప్రమాణాలతో వైద్య పరీక్షలు సేవలు అందించాలని సూచించారు. వ్యాధులు ఆర్థికంగా మానసికంగా నష్టపరుస్తాయని, సమస్యలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, రోగుల పట్ల మర్యాదగా ఉండాలని సమస్యలు తలెత్తకుండా చూడాలని కళావతి భాయ్ వైద్యులకు, సిబ్బదికి సూచించారు. వైద్యాధికారులు పరీక్షించి టెస్టులు రాసిన యెడల తప్పనిసరిగా చేయించుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడాలని ఆమె సూచించారు. వైద్యాధికారులు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై విస్తత ప్రచారం చేయాలన్నారు. నిర్లక్ష్యంగా పని చేసిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. త్వరలో ఆస్పత్రిలో సిబ్బంది కొరతను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ కే మంగమ్మ, మండల వైద్యాధికారి చైతన్య, సి హెచ్ ఓ బాలాజీ నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

మహనీయుల జయంతి కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



బీజేపీ ప్రభుత్వ విధానాలతో భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మల్యాల గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో మహనీయుల జయంతి, జన జాతర రాష్ట్ర కరపత్రాన్ని డీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన కరపత్రం ఆలోచించదగిందని, అందరూ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావుపూలే, బాబుజగ్జీవన్‌రావు ఆశయాల కోసం పని చేయాలని కోరారు.

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ ఏప్రిల్ 5నుంచి 14వరకు రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ జన జాతర సదస్సులు, సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పూలే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 21న మహబూబాబాద్‌లో పెరమండ్ల జగన్నాథం భవనంలో మహనీయుల జనజాతర జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సుకు సామాజిక ఉద్యమాలు రాష్ట్ర నేతలు పాల్గొంటారని, జిల్లాలో ఉన్న సామాజిక ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బెల్లి ముత్తయ్య, నాయకులు వెలుపుల శేఖర్, వెలమశెట్టి వెంకన్న, చిమ్లానాయక్, భూక్య సుందర్‌నాయక్, పి అంజిబాబు, లింగయ్య చెన్నయ్య, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



కాంగ్రెస్ పార్టీ పథకాలకు, ఆశయాలకు అనుగుణంగా యువతను సమీకరించి ఏకతాటిపై తీసుకువచ్చేందుకు రాజేష్‌యాదవ్ కషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన బసనబోయిన రాజేష్‌యాదవ్ ఇటీవల యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజేష్‌యాదవ్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేష్‌యాదవ్ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా, యూత్ మండల నాయకునిగా, ఎన్ఎస్‌యుఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేశాడని, ఆయన సేవలను పార్టీ గుర్తించి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో యువతను ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో భారీ మెజార్టీ వచ్చేలా కాంగ్రెస్ పార్టీ యువత సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టిపిసిసి సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

-రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలి

తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్‌పీడీసీఎల్ (టిపిఇఏ)అధ్యక్షులు ఆర్ పాండునాయక్

నవతెలంగాణ-మరిపెడ

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన భారత రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ ఎన్పిడీ సిఎల్, (టీపిఇ ఏ)అధ్యక్షులు ఆర్ పాండునాయక్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి బీఆర్ అంబేద్కర్ అని కొనియా డారు.అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ స్ఫూర్తితో మారు మూల ప్రాంతంలో ఒక గిరిజన తండా నుండి ఇంజనీరింగ్ విద్య వరకు చదువుకోవడానికి అవ కాశం వచ్చిందని అన్నారు.



బాబాసాహెబ్ అంబేద్కర్ కషితో భారత రాజ్యాంగ కల్పించిన హక్కులతో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల హాస్టల్లో ఏర్పాటు చేయడం అందరికీ విద్య కావాలని ఆయన కోరిన విధంగా నేను మూడో తరగతి నుండి పదో తరగతి వరకు సంక్షేమ హాస్టల్లో చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. భద్రాచలం పాలిటెక్నిక్ ప్రభుత్వ హాస్టల్లో విద్యాభ్యాసం కొనసాగిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే నేడు ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. ఈ రిజర్వేషన్ సౌకర్యం లేకపోతే మేము ఏమైపోయే వాళ్లమో అంటూ తన బాధను చెప్పుకున్నారు. ఇప్పటికీ కొంతమంది భారత రాజ్యాంగాన్ని ఫెడరల్ వ్యవస్థను మార్చాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, దీన్ని విరమించుకోవాలన్నారు.

అంబేద్కర్ అందరివాడని, కొందరి వాడు కాదని ఆయన ఆర్థిక, సామాజిక, రాజకీయ, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా తన రాజ్యాంగ నియమాలను రూపు తెచ్చిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం, ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.



పేదలకు అండగా నిలవాలి

నవతెలంగాణ-తొర్రూరు

పేదలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన గార కష్ణ, బొమ్మగాని సమ్మక్కలు ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. 30ఏండ్లుగా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ కుటుంబ సభ్యులు బొమ్మగాని యాకన్న, నర్సయ్య, గార సాయిలు, ఉపేందర్, సాలయ్యలకు శనివారం 75 కేజీల చొప్పున రెండు కుటుంబ సభ్యులకు 1క్వింటాల్50కేజీల బియ్యం, ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి పేదలను గుర్తించి అండగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకొని, సేవ కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మన బోయిన వెంకన్న, పాల శ్రీనివాస్, యాకయ్య, నరసయ్య, మల్లయ్య, వీరస్వామి, మల్లేష్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జార్జిరెడ్డి 52వ వర్ధంతి

నవతెలంగాణ-తొర్రూర్

శాస్త్రీయ విద్యాసాధన కోసం పోరాడి ప్రాణాలర్పించిన జార్జిరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు లక్ష్మణ్, రాము, కుమార్, దేవేందర్, శేఖర్, లక్ష్మణ్, మహేందర్, సిద్ధు, బాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'మానుకోటలో కవితను గెలిపించాలి'

నవతెలంగాణ-ఇనుగుర్తి



సంక్షేమం కోసం రాష్ట్ర అభ్యున్నతి కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలి పించాల్సిన అవసరం ఉందని జిల్లా నాయకులు భూక్య బాలాజీ నాయక్ అన్నారు. శనివారం విలే కరుల సమావేశంలో మాట్లా డుతూ బీఆర్ఎస్ అధి కారంలో ఉన్నప్పుడు స్వప్రయో జనాల కోసం పార్టీని ఉపయో గించుకున్న కొందరు అవకాశ వాదులు ఇప్పుడు పార్టీని వీడుతున్నారని, అలాంటివారు వెళ్లినా పార్టీకి నష్టమేం లేదన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో ఎంపీ కవితను ఎలా గెలిపించుకున్నామో అంతకుపైగా మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : సీఐ మల్లేశ్

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడానికి ప్రజలు సహకరించాలని చిట్యాల సిఐ మల్లేష్‌యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై ఎస్సై అశోక్, సీఆర్పీఎఫ్ బెటాలియన్ సిఐ వీర్‌పాల్ సింగ్, కేంద్రబాలగాలతో కలిసి శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున పోలీసు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిరంతరం గ్రామాల్లో ఫ్లయింగ్ స్కాడ్ బందం నిత్యం పర్యవేక్షిస్తాయని పోలీసులు తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-గణపురం



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పాఠశాల అభివద్ధికి పాటుపడాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఇంచార్జ్ ఏపీఎం ఇమామ్. అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల అభివద్ధి కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో ఒక కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ పాఠశాల అభివద్ధి విద్యార్థుల బాగోగుల గురించి పాటుపడాలన్నారు. పాఠశాలకు కావాల్సిన మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, ఆట స్థలాలు, వంటశాల, తదితర అభివద్ధికి ఈ కమిటీ పని చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



గుప్తనిధి తవ్వకాల్లో బయటపడ్డ

వెంకటేశ్వరస్వామి, లక్ష్మీదేవి విగ్రహాలు స్వాధీనం

ఏడుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

గుప్తనిధి తవ్వకాలకు పాల్పడిన పలువురుపై కేసు నమోదు చేసి గుప్తనిధుల తవ్వకాల్లో బయటపడ్డ వెంకటేశ్వరస్వామి లక్ష్మీదేవి విగ్రహాలను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వరికోలుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వరికోల్‌పల్లి గ్రామ శివారులో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి వరికోల్‌పల్లి-అందుకుతండా గ్రామాలకు చెందిన నిందితులు వంగల రమేష్, గోవిందుల రాజయ్య, వల్లపు జనార్ధన్, గోవిందుల సదయ్య, చెక్క రమేష్, గుండబోయిన సదయ్య, దామరశెట్టి వీరయ్య అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. వారి వద్ద నుండి వెంకటేశ్వర స్వామి లక్ష్మీదేవి ల విగ్రహాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.



ఇసుక అక్రమంగా రవాణ చేస్తే పీడీ యాక్ట్

జిల్లా ఎస్పీ కిరణ్ కారే

నవతెలంగాణ-టేకుమట్ల

అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే పీడీ యాక్ట్ తప్పదు అని జిల్లా ఎస్పీ కిరణ్ కారే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను, పలు కేసుల వివరాలను పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, సంఘ విద్రోహ శక్తులపైన అనునిత్యం నిగా ఉంచాలని, వాహనాలను తనిఖీ చేస్తూ కాగితాలు సక్రమంగా లేని వాటికి జరిమానాలు విధించాలన్నారు. స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గరిమిళ్ల పల్లి గ్రామ కలికోట శివారు మానేరు వాగును పరిశీలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, ఎవరైనా పోలీస్ ల ఆదేశాలు ధిక్కరిస్తే, చట్టరీత్యా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. మానేరు వాగు నుండి అక్రమ ఇసుక తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై ప్రసాద్ కు సూచించారు. చట్టానికి అందరూ పట్టుబడి ఉండాలని చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీపీఎస్‌లో అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-ములుగు


భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను మండలంలోని బరిగలపల్లి ఎంపీపీఎస్ శనివారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న, విద్యార్థులు అందరు అంబేద్కర్ ఫోటో కు పూలతో నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు డాక్టర్ అంబేద్కర్ జీవిత విశేషాలు, ఎదుర్కొన్న సమస్యలు, వారు సాధించిన విజయాల గురించి విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వంతంత్ర భారత తొలి న్యాయ మంత్రి గా కూడా పని చేశారు.విద్యార్థులు గా మీరు వారి జీవితాన్ని ఆదర్శం గా తీసుకొని మీరు కూడా వారి లా ఉన్నత స్థానం ఎదిగే విధంగా చదవాలన్నారు.

నేటి నుండి శ్రీ క్షేత్రం

రామయ్యకు గోటి తలంబ్రాలు

నవతెలంగాణ-ములుగు

శ్రీ రామ నవమి వేడుకల్లో భాగంగా శనివారం ములుగులోని శ్రీ సీతారామచంద్రస్వామి (శ్రీ క్షేత్రం) ఆలయంలో గోటి తలంబ్రాలు కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో



సీతారాములకు గోటి తలంబ్రాలు తయారు చేసే కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో తోటరాద, ఓదెల సరళ, కుందోజ్వల శారద,సూర లావణ్య, జెల్ల రజిత,కొత్తకొండ అశ్విత, తోకల స్వరూప, తోకల భవ్య, ఇమ్మడి లక్ష్మి తదితరులు పాల్గొనగా, మహిళలు గోటితో వడ్లు వలిచి తలంబ్రాలను తయారు చేస్తున్నారు. నవమి వేడుకల కోసం ఈ కార్యక్రమం ఈ నెల 16వరకు కొనసాగుతుందని వెల్లడించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎంపీ ఎన్నికల్లో వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్

జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



మతతత్వ బీజేపీ పార్టీని ఓడించి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే వెంకటేష్, జిల్లా కార్యదర్శి బందు సాయిలు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన సీపీఐ (ఎం)జిల్లా విస్తతస్థాయి సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య అధ్యక్షత వహించగా సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జే వెంకటేష్, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గత పదేండ్లు అధికారంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రధానమంత్రిగా పని చేసిన నరేంద్రమోడీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించాడని విమర్శించారు. నల్లధనం తెప్పిచ్చి జీరో అకౌంట్ రూ.15లక్షల రూపాయలు ప్రతి జీరో అకౌంట్ హెూల్డర్ చేస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు. ప్రధాని అవార్డు యువజన పథకం కింద పది లక్షల రూపాయలు ఇంటి స్థలం ఇచ్చి నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని మాటిచ్చి తప్పుకున్నాడన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరానికి 200రోజుల పని పని కలిపించి రోజు కూలి 400 రూపాయలు ఇస్తామని చెప్పడంతో పాటు మున్సిపాలిటీ పట్టణాల్లో కూడా ఉపాధి పనిని రూపొందిస్తామని చెప్పి మాట తప్పడమే కాకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశాడని ఆరోపించారు. 49 కార్మిక చట్టాలను మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాల రూపకల్పన చేసి నాలుగు కోట్లుగా రూపొందించే కార్మిక వర్గానికి ఎనలేని ద్రోహం చేశాడన్నారు. రోజుకూలి 176 రూపాలు మాత్రమే ఉండాలని శాసనం చేశాడన్నారు. రైతాంగానికి పండించిన పంటకు మద్దతు ధరకు చట్టం చేస్తామని మాట ఇచ్చి తప్పడన్నారు. మోడీ పాలనలో మహిళల మీద దాడులు హత్యలు అత్యాచారాలు రోజురోజుకు పెరిగాయని, దళితుల మీద గిరిజనుల మీద ముస్లింల మీద క్రిస్టియన్ల మీద దాడులు దౌర్జన్యాలు బలవంతపు మతమార్పిడీలు చేయించిందే తప్ప త్వరగా పెట్టింది ఏమీ లేదన్నారు. ఈసారి బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేసి దాని స్థానంలో మనధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెడతాడన్నారు. ఒకే దేశము ఒకే భాష ఒకే పాలన అనే ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంత విధానాన్ని మోడీ సర్కారు తీవటాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. రాజ్యాంగాన్ని మొత్తం మార్చేసి చాతులు వర్ణ వ్యవస్థను తీసుకువచ్చి నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ ప్రతిష్టంగా ఉండాలని కాపాడే పద్ధతి నరేంద్ర మోడీ చేస్తున్నాడని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరించిన ప్రజా కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికలు ఒక వేదికగా ఉపయోగించుకొని బిజెపిని ఓడించి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెన్నూరి రమేష్,పోలేము రాజేందర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వె లిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్,చింతల రజనీకాంత్,ఆతుకూరి శ్రీకాంత్, ఎస్ ప్రీతి, ఏ రమేష్, శేఖర్, శ్రావణ్, రవి, రవికుమార్, మహేందర్, లక్ష్మి, అజిని,తో పాటుగా పార్టీ మండల కార్యదర్శిలు గ్రామ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంచి పనుల కోసమే రాజకీయం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



నేను ఒక రాజకీయ నాయకున్నే కానీ మంచి పనులు కోసమే రాజకీయం చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘం, మంథని పట్టణ బ్రాహ్మణ బంధువులు మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడుతూ తాను ఒక రాజకీయ నాయకుడిని, రాజకీయాల్లో ఉన్నానని, మంచి పనుల కోసం తప్పకుండా రాజకీయం చేస్తానన్నారు. తన తండ్రి మతి చెందిన నాటి నుంచి నేటి వరకు 25ఏండ్లుగా మా కుటుంబానికి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. తాను మర్డర్లు చేయడానికో ఇతరులను కొట్టడానికో నా శక్తిని ఉపయోగించలేదని తెలిపారు. నాకు ఓటు వెయ్యని వారు భయపడాల్సిన అవసరం లేదన్నారు.

నేను ఒక టీచర్ ను కాదు, ఫిలాసఫర్‌ను కాదు, రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయాలు చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పదేండ్లలో తనతో పాటు కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ప్రతి ఒక్కరం చట్టం పరిధిలో ముందుకు పోవాలని సూచించారు. మంథని నియోజకవర్గ నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందానని, నేటికీ మా తండ్రి అడుగుజాడల్లో నడవలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తనతో పాటు తన కార్యకర్తలపై అనేక కేసులను పెట్టిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారని, కానీ ఈ రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని, కాంగ్రెస్ పార్టీని ఆదరించారన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీలో తనకు మంత్రి పదవి దక్కిందన్నారు.

నేను చెప్పే మనిషిని కాదని, పనులను చేసి చూపించే మనిషినని ఆయన అన్నారు. తాను చిన్నప్పటి నుంచి అధికారంను చూస్తున్నానని, మంథని ప్రజల ఆశీర్వాదంతో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశంతో రాష్ట్రంలో మంచి నాయకునిగా ఉంటూ ప్రజాసేవలో తరిస్తానన్నారు. ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వాదం ఉండాలని రాజకీయంగా నాపై ఎంతో మంది బురద చల్లుతారని, దాని ఎదుర్కోవడం నా బాధ్యతన్నారు.మంథని నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి దిశగా తీసుకువెళ్లడం కోసం తన వంతు కషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మంథని ప్రజల ఆశీర్వాదంతో ఈ రాష్ట్రానికి రూ.40వేల కోట్ల పెట్టుబడులను తీసుకరాగలిగామన్నారు. చట్టాన్ని నమ్ముకుని చట్టం పరిధిలో తప్పకుండా రాజకీయం చేస్తానని హితవు పలికారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ములుగు



సిపిఐ పార్టీ ములుగు జిల్లా నాయకుడు ఎండి.అంజాద్ పాషా తండ్రి అనారోగ్యంతో శనివారం మృతి చెందగా వారి మతదేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, వెంకటాపురం మండల కార్యదర్శి బండి నరసయ్య పూలమాల వేసిన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఇంజన్ కొమురయ్య సాగర్ బోడ రమేష్ రవిచందర్ రాజు లక్ష్మి మాన్సింగు నటరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అంజాద్ పాషా తండ్రి పార్థియాదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదాచారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ అంజాద్ పాషా కుటుంబం మ్యూనిస్టు కుటుంబమని నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన కుటుంబమని అన్నారు.ఈ కార్యక్రమంలో విక్రమ్, బొజ్జ, లైసెట్టి రవి రామన్, సారయ్య, ఇనుముల సుధాకర్, తదితరులు ఉన్నారు.



అగ్నిమాపక వారోత్సవాల

పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను అగ్నిమాపక కేంద్రాధికారి ఎండి.అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో శనివారం పోస్టర్‌ను ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ మేకల రంజిత్ కుమార్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14 ముంబైలోని విక్టోరియా రాక్ యార్డ్ నౌకలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది కర్తవ్య విధి నిర్వహణలో అమరులైన కారణంగా వారి స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు ఈ అగ్నివాక వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని దానిలో భాగంగానే ములుగు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ వారోత్సవాల్లో ఏప్రిల్ 14 నుండి 20 వరకు రోజురోజువారిగా స్కూళ్లు, కాలేజీలు, గ్యాస్ గోదాములు, రైస్ మిల్లులు, పత్తి మిల్లులు, సినిమా టాకీసులు,పెట్రోల్ పంపులు, సూపర్ మార్కెట్, బస్టాండ్ ప్రాంగణం లో, ఆసుపత్రులు, జన సాంద్రత ఎక్కువ ఉన్న ప్రదేశాలకు వెళ్లి అగ్ని ప్రమాదం జరగకుండా, అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన నివారణ చర్యలు ఏ విధంగా ఉంటాయో అగ్నిమాపక సిబ్బంది వారి విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా ప్రదర్శనలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది టీ నగేష్ ఎల్ఎఫ్, పి మధు సుధన్ డ్రైవర్ ఆపరేటర్,అర్ భార్గవ్ లు పాల్గొన్నారు.



యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చుంచుపల్లి ఆశ్రమ పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆ సంఘం మండలశాక అధ్యక్షుడు గుండం పురుషోత్తం యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సమేశాన్ని ఉద్దేశించి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే ఏకైక సంఘం యూటీఎఫ్ అన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఎన్నో ఉపాధ్యాయ సమస్యల్ని ప్రభుత్వంతో పోరాడి సాధించిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిన టెట్ సమస్యను యూటీఎఫ్ ప్రభుత్వం దష్టికి తీసుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియగానే 2010 కంటే ముందే నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు పదోన్నతులు కల్పిస్తూ బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. డిఏ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈసి అనుమతులు తీసుకుని తక్షణం ఉపాధ్యాయులకు రెండు డిఏలను మంజూరు చేయాలని డిమాండ్ సమ్మారావు డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ములకాల వెంకటస్వామి, నాయకులు చింత కష్ణమూర్తి, మొడెం హన్మంతరావు, చుంచుపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేలా శాంత కుమారి, ఇర్ప వేణు, నరసింగరావు, రూప తది తరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

మహదేవ్‌పూర్ : మండలంలోని బెగులూరు శివార్‌లోని మిర్చి పంట కళ్లాలో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేసినట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు. శుక్రవారం రాత్రి 11సమయంలో పోలీసు సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న ప్రాంతానికి వెళ్లగా కొంతమంది పరారయ్యారని, నలుగురిని పట్టుకుని నాలుగు సెల్‌ఫోన్లు, 23,55రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే...

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

నవతెలంగాణ-చిట్యాల



కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టిన కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కషి చేయాలని కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని జూకల్ గ్రామ శివారులో బీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వరంగల్ పార్లమెంటు ఎన్నికల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ తనను గెలిపిస్తే భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివద్ధి పరిచేందుకు గండ్ర సత్తన్నతో కలిసి కషి చేస్తానని అన్నారు. తనకు అవకాశం ఇవ్వాలని పార్టీ కార్యకర్తలు కోరారు.

అనంతరం సత్యనారాయణరావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను అమలుపరుస్తూ దేశాన్ని ఆదాని అంబానీలకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు. రైతులు అడ్డుకుంటే కాల్చి చంపిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతుందని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కడియం కావ్యను ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేలా ప్రతికార్యకర్త కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ చెందిన మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని సాధారణంగా ఆహ్వానించి అభివద్ధి కోసం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాధర్ల అశోక్, పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ మార్క విజయ్‌కుమార్, ఓబీసి జాతీయ అధ్యక్షులు కత్తి వెంకటస్వామి రాష్ట్ర నాయకులు కట్టంగూరు రాంరెడ్డి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకష్ణ, దొడ్డి కిష్టయ్య దబ్బెట రమేష్ ,టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మాజీ జెడ్పిటిసిలు సమ్మయ్య, సాయిలు, టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గుమ్మడి సత్యనారాయణ,సర్వ శరత్ కుమార్ పాల్గొన్నారు.

టేకుమట్ల : కాంగ్రెస్ పార్టీ గెలుపుతో రాష్ట్ర ప్రజలకు మేలు జరిగిందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ గార్డెన్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన వరంగల్ పార్లమెంటు ఎన్నికల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం నిలబెట్టిన కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, బిఆర్ఎస్, బిజెపి పార్టీలను బొంద పెట్టాలని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగేలా ప్రతీ కార్యకర్త కషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు), పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి మార్క విజయ్, రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య జిల్లా నాయకుడు అప్పం కిషన్, బండ శ్రీకాంత్, నాయకులు సట్ల కొమురయ్య, వైనాల రవీందర్, దాసరపు సదానందం, వంగ నరేష్, మోతె రాజమౌళి, చిరంజీవి, తోట గట్టయ్య, కత్తి సంపత్, నూనెటి రమేష్, కుమారస్వామి, సంపత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-ములుగు



దూర ప్రాంతాల నుండి వస్తున్న ప్రజలకు వేసవిలో తాగునీరు అందుబాటులో ఉండాలని ములుగు జిల్లా కేంద్రంలోని పలుచోట్ల చలివేంద్రాలను ప్రారంభించామని గండ్రకోట సుధీర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల బండారుపల్లి రోడ్డు ఆవరణములో ప్రజలకు 24 గంటల దాహం తీర్చుకోవడానికి చలివేద్రం అందుబాటులో ఉందన్నారు. సరాపురం, పత్తిపెల్లి, పాలసవపల్లి, మదనపల్లి, కేశపూర్, పాపయ్యపల్లి తదితర గ్రామాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి నిరంతరం రాకపోకలు సాగిస్తారని వారికి తాగునీటికి ఇబ్బంది కలగవద్దని స్వచ్ఛందంగా పలు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ సౌకర్యం వేసవి పోయేంతవరకు అందుబాటులో ఉంచుతామని ప్రజలకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఏఈడబ్ల్యుఎస్ కాళేశ్వరం జోనల్ కార్యదర్శిగా 'రావుల'

నవతెలంగాణ-మల్హార్‌రావు

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్,జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య ఆదేశాల మేరకు కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువజన అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ సూచన మేరకు ఏఈడబ్ల్యుఎస్ కాళేశ్వరం జోనల్ కార్యదర్శిగా రావుల మొగిలి (కెవడా)ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్,జాతీయ సభ్యుడు బండి రాజయ్య, కాళేశ్వరం జోనల్ నాయకులు కుమార్ యాదవ్,బండి సుధాకర్ లకు కెవడా ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ,కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, ఏఎఫ్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య, ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,ఏవైయు జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ల రాజ్ కుమార్,సోషల్ మీడియా ఇంచార్జి బిర్నేని అఖిల్ పాల్గొన్నారు.



కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయండి

నవతెలంగాణ-వెంకటాపురం

లోక్ సభ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదే అని మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా నాయకులు చిడెం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పొందేం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిలసి, బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. మహబూబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుకు కార్యకర్తలంతా సమిష్టి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యాచరణ మొదలు పెట్టామని కార్యకర్తలకు స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు ఆదరిస్తున్నారని. అన్నారు. ఏజెన్సీ అభివద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇస్తానన్న 5 గ్యాలరీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు నల్లపు దుర్గా ప్రసాద్, జ్యేష్ఠ సత్యనారాయణ, భద్రాచలం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్సీ సెల్ చింతిర్యాల రవికుమార్,ఎంపీటీసీ లు సీతాదేవి, రవి,బీ బ్లాక్ నాయకులు చెడెం శివ ,మన్యం సునీల్ పాల్గొన్నారు.

జోలే పట్టి అడుగుతున్నా గెలిపించండి

గెలిపిస్తే మోడీకుంట కు మోక్షం కలిగిస్తా

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-వాజేడు

పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా ఏజెన్సీ మండలాల్లో అభివద్ధికి తోడ్పడుతానని, గెలిచిన అనంతరం వాజేడు మండలంలో ఉన్న మోడీకుంట ప్రాజెక్టును ఐదు నెలల్లో పనుల ప్రారంభించి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం వాజేడు మండలంలో ఆయన పర్యటించారు అనంతరం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రధానిగా రాహుల్ గాంధీని గెలిపించినట్లేనని సూచించారు. తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఏజెన్సీలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టానని, మోడికుంట వాగు ప్రాజెక్టును తీసుకొచ్చానని, గోదావరిపై బ్రిడ్జి కూడా సోనియా గాంధీతో మాట్లాడి తానే తీసుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వాజేడు మండలం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నిక మండలంలో ఉన్న



కార్యకర్తల అందరి సమ్మతితోనే ఆరు నెలల క్రిందటే ఎంపిక జరిగిందన్నారు. మోడీ అభూత కల్పనలతో ప్రజలందరిని మోసం చేస్తున్నారని, పది సంవత్సరాల కాలంలో ప్రధాని అయిన తర్వాత ఎక్కడ ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని, ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో మోసం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లె డెనార్జన్ రావు, పూనం రాంబాబు,పాయం రామదాసు,చిచ్చడి రాఘవులు, మురహరి సర్వేశ్వరరావు, సత్యనారాయణ, కాలేశ్వరపు సర్వేశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఆదివాసీ విద్యార్థి ఎదురుచూపు

బైక్ పై నుండి పడి చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న విద్యార్థి

సహాయం చేయాలని కోరుకుంటున్న ఆదివాసి పేద కుటుంబం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన సుతారి భానుప్రకాష్ అనే డిగ్రీ విద్యార్థి ప్రమాదంలో గాయపడి చికిత్సకోసం ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. బొల్లెపలికి చెందిన పొట్టయ్య- చంద్రకళ లు కడు పేద కుటుంబానికి చెందిన ఆదివాసి గిరిజన బిడ్డల కుమారుడైన భానుప్రకాష్ గత రాత్రి 8 గంటలకు మేడారం వెళ్ళివస్తుండగా బైక్ అదుపుతప్పి ఒడ్డుగూడెం దగ్గర ప్రమాదం జరిగి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై కోమాలోకి వెళ్లిపోయాడు. హనుమకొండ బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పటల్లో వైద్యం పొందుతున్నాడు. భానుప్రకాష్ చికిత్సకు రూ.15 లక్షలు ఖర్చు



అవుతుందని వైద్యులు చెబుతున్నారని తల్లిదండ్రులు భోరునవిలపిస్తున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన తాము అంత మొత్తం ఖర్చుచేసే పరిస్థితుల్లో లేమని దాతలు సహాయం చేయాలని వేడుకుంటున్నారు. సహాయం చేసేవారు ఫోన్ పే/గూగుల్ పే నెంబర్ 6301973317..కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంజీఎం హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ లోని ఎంజీఎం హైస్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై మచ్చ సాంబమూర్తి హాజర య్యారు 2023 -2024 విద్యా సంవత్సరానికి గాను ప్రీ ప్రైమరీ యూకేజీ క్లాస్ విద్యార్థులు, ప్రైమరీ ఫస్ట్ క్లాస్ ప్రైమరీ 5వ తరగతి విద్యార్థులు హై స్కూల్ 6వ క్లాస్ లో ప్రవేశిస్తున్న తరుణంలో విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని ,క్రమశిక్షణ, పట్టుదల, వినయం, విధేయతతో చదువు నభ్యసించాలని కోరారు ఎంజీఎం హైస్కూల్ గ్రామీణ ప్రాంత విద్యా ర్థులకు వరప్రదా యనిగా ఉంటూ ఎంతోమంది మట్టిలో మాణి క్యాలను వెలికితీస్తుందని స్కూల్ యాజ మాన్యాన్ని కొనియాడారు. పాఠశాల కర స్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లా డుతూ ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు సాధించే విధంగా ఉత్తమ టీచర్లచే గుణాత్మక విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి శతతా సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు, విద్యాభిమానులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. హై స్కూల్ విద్యార్థులకు ఐఐటీ టాపర్స్ అకాడమీ, విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ సంస్థ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్, అనిల్, రజని, కావ్య ,ఝాన్సీ, కాళేశ్వరి ,స్వర్ణలత ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలి

మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-మల్హార్‌రావు

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పెద్దపల్లి నుంచి పోటీ చేస్తున్న యువ నాయకుడు గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ నాయకులను కోరారు. శనివారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు తోపాటు చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకట స్వామి, గడ్డం వినోద్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సంద ర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువత అండగా నిలబడి. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

ఎంపీపీఎస్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ములుగు

భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని బరిగలపల్లి ఎంపీపీఎస్ శనివారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న, విద్యార్థులు అందరు అంబేద్కర్ ఫోటో కు పూలతో నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు డాక్టర్ అంబేద్కర్ జీవిత విశేషాలు, ఎదుర్కొన్న సమస్యలు, వారు సాధించిన విజయాల గురించి విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వంతంత్ర భారత తొలి న్యాయ మంత్రి గా కూడా పని చేశారు.విద్యార్థులు గా మీరు వారి జీవితాన్ని ఆదర్శం గా తీసుకొని మీరు కూడా వారి లా ఉన్నత స్థానం ఎదిగే విధంగా చదవాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | ఏప్రిల్ 13, 2024 | www.navatelangana.com

నియంతృత్వ పాలనసాగిస్తున్న బీజేపీని ఓడించండి



నవతెలంగాణ-హనుమకొండ

ప్రజా వ్యతిరేక నియంతత్వ పాలన చేస్తున్న బిజెపి ని ఓడించాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్ర బిక్ష పతి పిలుపునిచ్చారు. శనివారం ఏఐటీయూసీ కౌన్సిల్ సమా వేశం వేల్పుల సారంగపాణి అధ్యక్షతన నిర్వహించగా బిక్షప తి హాజరై మాట్లాడుతూ గత 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలోపౌర ప్రజాస్వామ్య పాలన అంతమైంది పెట్టు బడిదారీ విధానం కొనసాగుతుందన్నారు. పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాలన్నీ బిజెపి ప్రభుత్వం చట్టాలను మార్చి సంస్థల యజమానులకు అనుకూలంగా వ్యరిస్తున్నారని అందుకోసమే రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్యమై హక్కుల సాధించుకోవడానికి పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ధర్మల రామ్మూర్తి, రామ రాజేష్ ఖన్నా, బత్తిని సదానందం, అనుకారి అశోక్ , ఆదరి రమేష్ , కర్రే లక్ష్మణ్ , రేణిగుంట్ల దుర్గాప్రసాద్, వేల్పుల వీరేశం, చిన్నాల అజయ్ ,గుంటి రాజేందర్, వనజ, రాస మల్ల దీన, మేకల శంకర్, వల్లపు వెంకన్న, అద్వైత తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందన



నవతెలంగాణ-వరంగల్

ఆల్ ఇండియా స్థాయి పోటీ పరీక్షలలో ప్రతిభ ఘనపరిచిన విద్యా ర్థులను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. శనివారం వర్షన్నపేట పట్టణ కేంద్రంలోని చైతన్య (అరబిందో)హై స్కూల్ విద్యార్థులు గత నవంబర్ నెలలో ఐ ఎన్ టిఎస్ఓ పరీక్షలు నిర్వహించగా పరీక్షలలో ఆల్ ఇండియా స్థాయిలో వి ద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్రతిభ ఘనపరిచారు. పాఠశాలలో 7వ తర గతి చదువుతున్న లక్ష్మీ ప్రణతి, 4వ తరగతి చదువుతున్న అక్షయ్ ఖన్నా, 9వ తరగతి చదువుతున్న విహారికలు ఆల్ ఇండియా స్థాయిలో 2వ స్థా నాన్ని కైవసం చేసుకోగా స్కూల్ యాజమాన్యం ప్రతిభకు కనపరిచిన విద్యార్థులకు పాఠశాల డీన్ వెంకన్న, ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్ చేతుల మీదుగా స్మార్ట్‌వాచ్‌ని బహుమతిగా అందజేశారు. 3వ తరగతి చదు వుతున్న అన్విత, 6వ తరగతి చదువుతున్న రేవంత్ ఆల్ ఇండియా స్థా యిలో 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు స్కూల్ డీన్ వెంకన్న తెలిపా రు. 65 మంది విద్యార్థిని విద్యార్థులు స్వర్ణ పథకాలను గెలుచుకోగా 100మందికి పైగా విద్యార్థులు చక్కని ఫలితాలని సాధించినట్లు వారు తెలిపారు. ఆల్ ఇండియా ర్యాంకు సంపాదించిన విద్యార్థిని విద్యార్థు లను స్కూల్ డీన్ ప్రిన్సిపల్ దిలీప్ సింగ్ అభినందించి వారికి బహుమతి తో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ మహేష్, అకాడమిక్ డీన్ వీరన్న, ప్రైమరీ ఇంచార్జ్ అనిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బంగారు నగల అపహరణ

నవతెలంగాణ-వరంగల్

గుర్తు తెలియని బుర్క వేసుకున్న మహిళా మం దులు ఇప్పిస్తానని తీసుకెళ్లి బంగారు నగలను అప హరించారని బోయిని కొమరమ్మ శనివారం మట్టే వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితు రాలు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా కొత్తగూడెం మండలం గోవిందపురం గ్రామా నికి చెందిన భోయిని కొమురమ్మ యొక్క అత్త సమ్మక్క అనారోగ్యం కారణం వలన ఫిబ్రవరి 24న ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తుం డగా ఫిబ్రవరి 25 2024 నాడు ఉదయం సుమారు 11 గంటలకు ఒక గుర్తు తెలియని మహిళ బుర్కా వేసుకొని వచ్చి తమ అత్తమ్మకు మందులు ఇస్తా నాతో రా అని ఎంజీఎం ఆసుపత్రి నుండి గోపాల స్వామి గుడి దగ్గరకు తీసుకొచ్చి అక్కడే గల ఒక మగ వ్యక్తి సాయంతో డబ్బులు బంగారం ఇవ్వ కుంటే చంపుతానని బెదిరించి తన ఒంటిపై ఉన్న అర్ధ తులం బంగారు కమ్మలు, అర్ధ తులం పుస్తెలు, వెయ్యి రూపాయల నగదు అపరించరని ఫిర్యాదు చేశారు.

వాటి విలువ సుమారు రూ. 60 వేలు, 1000 నగదు మొత్తం రూ. 61 వేల ను తనకు మందులు ఇప్పిస్తానని నమ్మించి అపహరించిన వారిని గుర్తించి తగు చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

బూత్ కమిటీలతో పార్టీ బలోపేతం

నవతెలంగాణ-శాయంపేట

బూత్ కమిటీలతో పార్టీ బలోపేతం అవుతుందని పెద్దకొడపాక మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి, రాజుపల్లి, సాధోనిపల్లి, సూర్యనాయక్ తండ, గంగిరేనిగూడెం గ్రామాలలో శనివారం మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి తో కలిసి బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారేపల్లి రవీందర్, కొమ్ముల భాస్కర్, విష్ణు పాల్గొన్నారు.

మనువాదాన్ని ఓడిద్దాం..రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

నవతెలంగాణ-హనుమకొండ

మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన మనువాదాన్ని ఓడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకొవాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. డీబీఎఫ్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమ కార్యక్రమాన్ని హనుమకొండ అంబేద్కర్ విగ్రహసెంటర్‌లో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మహనీయులైన పూలే,అంబేద్కర్, జగ్ జీవన్ రామ్ ల జయంతుల మ హో త్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టా మన్నారు. విద్య, ఉద్యోగం, ఆస్తులు, సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదందూరంచేసిందన్నారు. మానవ హక్కులను అందించిన రాజ్యాం గాన్ని 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్థము చేసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓ డించి రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘి ఎలెందర్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు పోలేపాక మల్లేషం, మోరే



ఐలయ్య, మంద నవీన్, రాజ్ కుమార్, కిరణ్, రాజు కృష్ణ, మురళి పాల్గొన్నారు.

అశోక్ మృతి ఉద్యమాలకు తీరనిలోటు

నవతెలంగాణ-కాశిబుగ్గ



కార్మిక నాయకుడు కామ్రే డ్ నర్ర అశోక్ అకాల మరణం కార్మిక, ప్రజా ఉద్యమాలకు తీర ని లోటని ఎంసిపిఐ (యు) వ రంగల్ జిల్లా కార్యదర్శి పెద్దార పు రమేష్ అన్నారు. ఖిలా వరం గల్ తూర్పు కోటకు చెందిన ఎం సిపిఐ (యు) నాయకుడు కామ్రేడ్ నర్ర అశోక్ శనివారం మృతిచెందగా ఆపార్టీ నాయకులు ఆయన పార్థివ దేహా న్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసం దర్భంగా ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ వరం గల్ నగరంలో కార్మికులకు పేదలకు ఎలాంటి సమస్యలు వచ్చిన అశోక్ ముందుండి పోరాడేవారని గుర్తు చేశారు. పార్టీ కోసం నీతిగా నిజాయి తీగా పనిచేసే ఆదర్శ జీవితం గడిపారన్నారు. అశోక్ పార్థివ దేహానికి ని వాళులు అర్పించిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నాయకులు గోనె కుమారస్వామి, మంద రవి, సుంచు జగదీశ్వర్, బాబురావు, వంగల రాగసుధ, కనకం సంధ్య మల్లికార్జున్, నగేష్, కుమారస్వామి, ఐలయ్య, నర్సయ్య, రాజేందర్, తదితరులు ఉన్నారు.

శాయంపేటలో కోతుల బెడదతో ప్రజల బెంబేలు

- వృద్ధులను, చిన్నారులను గాయపరుస్తున్న కోతులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో కోతులు, కుక్కలు వీరవిహంగం చే స్తున్నాయి. వాటి నియంత్రణ లేకపోవడంతో కోతుల, కుక్కల బె డద ఎక్కువగా ఉంది. కోతుల నివారణకు గత ప్రభుత్వం మంకీ ఫుడ్ కోర్ట్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎక్క డ కూడా అమలుకు నోచుకోలేదు. కోతులకు ఆహారం దొరకకపో వడంతో ఇండ్లలోకి చొరబడి తినుబండారాలను ఎత్తుకెళ్తున్నాయి. రోడ్లపై పండ్లు, ఆహార పదార్థాలను తీసుకొని వెళ్లే వారి వెంటపడి వాటిని గుంజుకుంటూ వారిని కరుస్తున్నాయి. కుక్కలు రోడ్లపై గుంపులు గుంపులుగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా, ప్రమాదాల బారిన పడుతున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు పంపిణీ చేస్తుండగా, శాయంపేట పిహెచ్సిలో మార్చి నెలలో కోతుల బారిన పడి గాయపడిన 32 మంది బాధితులకు, కుక్కల దాడిలో గాయపడిన 25 మంది బాధితులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ లు ఇచ్చినట్లు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ తెలిపారు.

శాయంపేట గ్రామంలోని ప్రజలకు అత్యధికంగా ఏఆర్ వీ వ్యాక్సిన్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కోతుల, కుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మైలా రం గ్రామానికి చెం దిన బీఆర్ఎస్ నాయ కులు చల్లా నరసింహారెడ్డి, ఎల్లారె డ్డిల తండ్రి కట్టారెడ్డి మర ణించగా శనివారం భూపా లపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సంద ర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియలో పాల్గొన్నారు. శాయంపేట గ్రామానికి చెందిన దుంపల వీరమ్మ ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యే గండ్ర సందర్శించి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆయన వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరె డ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గాజె రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా విష్ణువర్ధన్

నవతెలంగాణ-హన్మకొండ




తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హనుమకొండ నగరం నయీం నగర్ కు చెందిన కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అ ధ్యక్షులు వేములవాడ మదన్ మోహన్, గౌరవాధ్యక్షులు లాలుకోట వెం కటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కష్ణమాచార్యులు శనివారం తెలిపారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘీయుల ఔన్నత్యాన్ని పెంపొందించడంలో విశేష కషి చేయడంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయాలను దష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం కార్యవర్గంలో చర్చించిన అనంత రం పొడిచెట్టి విష్ణువర్ధన్ ను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

అంబులెన్స్ వాహనాలు ఆకస్మిక తనిఖీ

ఆత్మకూరు : అంబులెన్స్ 108 వాహనాలను జిల్లా అధికారి లక్ష్మణ్ శనివారం ఆత్మకూరు మం డల కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108,102 వాహనాల్లోని పనిచేసే మెడికల్ పరికరాలను,మెడిసిన్స్ ఆయన పరిశీలించారు. ఇటీవల ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ప్రజలకు అంబులెన్స్ సేవలు అందుబాటులో ఎల్లవేళలా ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం ఏమాత్రం తగదు అన్నారు. సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భం గా ఈఎంటి రమేష్, పైలెట్ ముత్యాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.








పరాజయం పరిపూర్ణం

- చివరి టెస్టులోనూ భారత్ ఓటమి
- 5-0తో హాకీ టెస్టు సిరీస్ ఆసీస్ వశం



పెర్త్ (ఆస్ట్రేలియా) : హాకీ ఇండియా దారుణంగా నిరాశపరిచింది. 2024 పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధతలో భాగంగా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టు.. అక్కడ ఐదు మ్యాచుల్లోనూ పరాజయం పాలైంది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 0-5తో వైట్‌వాష్ చేసుకుని పరిపూర్ణ పరాజయం చవిచూసింది. శనివారం జరిగిన ఐదో టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా 3-2తో గెలుపొందింది. నామమాత్రపు మ్యాచ్‌లో హాకీ ఇండియా ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. కానీ ఆసీస్ ఎదురుదాడిని సమర్థవంతంగా నిలువరించటంలో విఫలమైంది. నాల్గో నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలిచాడు. 20 నిమిషంలో ఆసీస్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా జెరెమీ హేవార్డ్ గోల్ కొట్టాడు. దీంతో ఆసీస్, భారత్ 1-1తో సమవుజ్జీగా నిలిచాయి. 38, 39 నిమిషాల్లో వరుసగా గోల్స్ కొట్టిన ఆస్ట్రేలియా 3-1తో ముందంజ వేసింది. విలియట్, బ్రాండ్‌లు ఆసీస్‌కు వరుస గోల్స్ అందించారు. 21 ఏండ్ల బాబీ సింగ్ 53వ నిమిషంలో గోల్ సాధించినా.. భారత్ స్కోరు సమం చేయలేకపోయింది. దీంతో 5-0తో టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్ చేసింది. హాకీ ఇండియాకు కనీసం ఊరట విజయమైనా దక్కలేదు. ఇదిలా ఉండగా, టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన హాకీ ఇండియా పారిస్ ఒలింపిక్స్‌లో కఠిన డ్రా ఎదుర్కొంది. ఆస్ట్రేలియా, బెల్జియం, న్యూజిలాండ్, అర్జెంటీనా, ఐర్లాండ్‌తో కలిసి గ్రూప్ దశలో పోటీపడనుంది.





ప్లేఆఫ్స్ బెర్త్ తృటిలో చేజారే


- 1-2తో భారత్‌పై కివీస్ గెలుపు
- బిల్లీ జీన్ కింగ్ కప్ టెన్నిస్



బీజింగ్ (చైనా) : ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్‌లో భారత మహిళల జట్టు తృటిలో ప్లే ఆఫ్స్ బెర్త్ చేజార్చుకుంది. గ్రూప్ దశలో తొలి మూడు మ్యాచుల్లో విజయాలు నమోదు చేసిన భారత్.. నాల్గో మ్యాచ్‌లో నిరాశపరిచింది. శనివారం న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో భారత అమ్మాయిలు 1-2తో ఓటమి పాలయ్యారు. తొలి సింగిల్స్‌లో రుతుజ 6-2, 7-6(7-5) వరుస సెట్లలో విజయం సాధించగా.. రెండో సింగిల్స్‌లో అంకిత రైనా 2-6, 0-6తో లులు సన్‌కు కనీస పోటీ ఇవ్వలేదు. కీలక డబుల్స్ మ్యాచ్‌లో అంకిత, ప్రార్థన జోడీ అంచనాలను అందుకోలేదు. తొలి సెట్‌ను 1-6తో చేజార్చుకున్న మన అమ్మాయిలు రెండో సెట్‌లో 1-5తో వెనుకంజ వేసినా వరుస గేములు నెగ్గి 5-5తో సమవుజ్జీగా నిలిచారు. ఈ సమయంలో విశేష అనుభవం కలిగిన న్యూజిలాండ్ అమ్మాయిలు ఒత్తిడిలో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. దీంతో భారత్ 1-2తో కీలక మ్యాచ్‌లో పరాజయం పాలైంది. ఈ మ్యాచ్ ఫలితం అనంతరం భారత్ సహా దక్షిణ కొరియా, న్యూజిలాండ్‌లు వరల్డ్ ప్లేఆఫ్స్‌లో చోటు కోసం రెండో అర్హత జట్టుగా ముందంజ వేసేందుకు సమవుజ్జీలుగా నిలిచాయి. దీంతో ఓవరాల్ మ్యాచుల ఫలితాలు కాకుండా.. వ్యక్తిగత మ్యాచుల ఫలితాలతో దక్షిణ కొరియా ముందంజ వేసింది. దక్షిణ కొరియా ఓవరాల్‌గా 11 మ్యాచుల్లో నెగ్గగా.. భారత్ 8, న్యూజిలాండ్ 7 విజయాలు సాధించాయి. చైనాతో పాటు దక్షిణ కొరియా ప్రపంచ ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. వచ్చే ఏడాది సైతం భారత్, న్యూజిలాండ్‌లు ఆసియా ఓసియాన గ్రూప్-1లోనే పోటీపడనున్నాయి. ఇదిలా ఉండగా, బిల్లీ జీన్ కింగ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా, జపాన్ తలపడనున్నాయి.


































Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.